www.flashindianews.com

# ఫ్లాష్ ఇండియా

తెలుగు దినపత్రిక

FLASH INDIA TELUGU DAILY

RNI NO.APTEL/2010/33229

**విలేకరులు కావలెను**

18 సం॥ లుగా వెలువడుతున్న "ఫ్లాష్ ఇండియా" తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్టంలోని జిల్లాలు,నియోజకవర్గాల, మరియు మండలాల వారీగా విలేకరులు కావలెను..

సెల్ నెంబర్: 9951494039

| సంపుటి : 17 | సంచిక : 147 | మంగళవారం 14.07.2026 | ఎడిటర్ : కొమరాజు శ్రీనివాసులు | పేజీలు : 08 | వెల రూ : 2/- |
|---|---|---|---|---|---|



## సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురు

**లోపాలు సరిదిద్దాకే విచారణ**

- సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ
- తెలంగాణ పిటిషన్‌లో సాంకేతిక లోపాలు
- ఏపీకి నోటీసులపై సుప్రీంకోర్టు నిరాకరణ
- తెలంగాణ పిటిషన్‌పై విచారణ వాయిదా
- స్టే ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరణ
- ప్రాథమిక లోపాలతో పిటిషన్ స్వీకరణకు నో

05

సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.

## హస్తినకు సీఎం రేవంత్ రెడ్డి..

**నామినేటెడ్ పదవులపై ఏఐసీసీ పెద్దలతో భేటీ**

**పెండింగ్ ప్రాజెక్టుల కోసం సీఎం ఢిల్లీ బాట**

- కీలక ప్రాజెక్టుల క్లియరెన్స్‌ల కోసం సీఎం ఢిల్లీ పర్యటన
- ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేంద్రంతో సీఎం కీలక భేటీ
- మెట్రో విస్తరణకు కేంద్ర సహకారం కోరనున్న సీఎం
- గోదావరి, కృష్ణా ప్రాజెక్టులపై ఢిల్లీలో చర్చలు
- నామినేటెడ్ పదవులపై ఏఐసీసీతో సీఎం సమావేశం
- కేంద్ర నిధుల సాధనకే సీఎం ఢిల్లీ టూర్
- రాష్ట్ర ప్రయోజనాలే సీఎం ఢిల్లీ పర్యటన అజెండా
- మెట్రో రెండో దశకు కేంద్ర అనుమతులపై ఫోకస్

02



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఢిల్లీ పర్యటనకు బయలుదేరనున్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన కీలక ప్రాజెక్టుల పర్మిషన్లు, నిధుల సాధనతో పాటు పార్టీ అంతర్గత వ్యవహారాలపై చర్చించేందుకు ఈ పర్యటన ఖరారైంది. ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల అంశం చర్చకు రానున్నట్లుగా తెలుస్తోంది. గోదావరి, కృష్ణా బేసిన్లలోని పెండింగ్ ప్రాజెక్టుల క్లియరెన్స్‌లు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అంతరాష్ట్ర జల వివాదాలపై కేంద్ర పెద్దలతో సీఎం ప్రత్యేకంగా భేటీ కానున్నారు.. అదేవిధంగా హైదరాబాద్ మెట్రో రైల్ రెండో దశ విస్తరణ అంశంపై కూడా సీఎం స్పెషల్ ఫోకస్ పెట్టరు.



# గోదావరి జలాలే లక్ష్యం..

## మేడిగడ్డ వద్ద నీరు నిల్వ చేస్తే ప్రమాదం

**గోదావరి జలాలను పూర్తి స్థాయిలో వినియోగిస్తాం: భట్టి విక్రమార్క**

**22 రిజర్వాయర్లకు యాక్షన్ ప్లాన్: పొంగులేటి**

**మేడిగడ్డ వద్ద నీరు నిల్వ చేస్తే ప్రమాదం: ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**22 రిజర్వాయర్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్**

### నిపుణుల హెచ్చరికలను బీఆర్ఎస్ పట్టించుకోలే

- గోదావరి జలాల పూర్తి వినియోగానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మేడిగడ్డపై నిపుణుల సూచనలతోనే ముందుకు: భట్టి
- సమక్క సాగర్‌లో ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించిన మంత్రులు
- దేవాదుల ప్రాజెక్టుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది
- 22 రిజర్వాయర్ల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం
- మేడిగడ్డలో నీటి నిల్వపై నిపుణుల హెచ్చరికలు
- కాళేశ్వరం అంశంపై మాజీ ప్రభుత్వాన్ని నిలదీసిన మంత్రులు
- గోదావరి నీటితో సాగునీటి విస్తరణే ప్రభుత్వ లక్ష్యం
- సమక్క బ్యారేజ్‌లో నీటి నిల్వలపై మంత్రుల సమీక్ష

02

**ములుగు,ఫ్లాష్ ఇండియా :**
ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం సమక్క సాగర్ ప్రాజెక్టును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్న మంత్రులకు జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ లెనిన్ వస్సల్ టోప్పో ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత సమక్క బ్యారేజ్, దేవాదుల ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రులు గోదావరి జలాల వినియోగం, కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు.

**గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తాం: భట్టి విక్రమార్క**

కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గోదావరి జలాలను సాధ్యమైనంత మేర వినియోగించుకోవాలని నిర్ణయించిందన్నారు. సమక్క బ్యారేజ్‌లో గేట్లు మూసివేయడం వల్ల 71 మీటర్ల ఎత్తులో నీటి నిల్వలు ఉన్నాయని, అందువల్ల దేవాదుల ప్రాజెక్టు ద్వారా 7 మోటార్లతో నీటిని ఎత్తిపోస్తున్నామని చెప్పారు. కన్నెపల్లి పంప్‌హౌస్ ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించే వారికి వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. మేడిగడ్డ వద్ద గేట్లు మూసివేస్తే బ్యారేజ్‌కు ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారని, వారి సూచనలను పాటిస్తున్నామని తెలిపారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ లే

**సింగరేణిలో దుస్థితికి కారణం**

### సింగరేణిని కాపాడేందుకే తాడిచర్ల కేటాయింపు

**పదేళ్ల పాటు సింగరేణిని కేసీఆర్ ఓటు బ్యాంకుగా చూశారు**

- తాడిచర్ల-2 బ్లాక్‌తో సింగరేణికి దీర్ఘకాలిక భరోసా
- సింగరేణిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యమని కిషన్ రెడ్డి విమర్శ
- మోదీ సర్కార్ సింగరేణికి అండగా నిలిచిందన్న కిషన్ రెడ్డి
- కార్మికుల కోసమే తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయింపు
- సింగరేణి అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్న కిషన్ రెడ్డి
- బొగ్గు బ్లాక్‌తో ఉద్యోగాలకు కొత్త అవకాశాలు వస్తాయని వ్యాఖ్య
- సింగరేణి భవిష్యత్ కోసం కేంద్రం కీలక నిర్ణయం
- సింగరేణిని ఓటు బ్యాంకుగా వాడుకున్నారని విమర్శలు

03




## ప్రజా క్షేత్రంలోనే కాంగ్రెస్ తప్పుల లెక్కింపు..

### రేవంత్ రెడ్డికి ఆ దేవుళ్లే గుణపాఠం చెబుతారు..

**ప్రాజెక్టుల సాధనే పాదయాత్ర ప్రధాన లక్ష్యం**

- బసవేశ్వర నుంచి సంగమేశ్వర వరకు హరీశ్ పాదయాత్ర
- కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రజల్లోకి హరీశ్ రావు
- ప్రాజెక్టుల నిలిపివేతపై ప్రభుత్వాన్ని నిలదీయనున్న హరీశ్
- రైతుల కోసమే పాదయాత్ర: హరీశ్ రావు
- కాంగ్రెస్ హామీల వైఫల్యంపై బీఆర్ఎస్ పోరాటం
- ప్రాజెక్టుల సాధనే పాదయాత్ర ప్రధాన లక్ష్యం
- ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్‌ను ఎండ గట్టనున్న హరీశ్

03



ప్రాజెక్టుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి అవలంబిస్తున్న తీరుపై హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ఎత్తిపోతల పథకాల పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే నిలిపివేసిందని ఆయన ఆరోపించారు. "ప్రాజెక్టులను ఆపి ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఆ బసవేశ్వరుడు, సంగమేశ్వరుడే తగిన గుణపాఠం చెబుతారు" అని హరీశ్ రావు హెచ్చరించారు.



## ఐఫోన్ 17 ధర ఆకాశానికి..

- కొత్త ఐఫోన్‌కు ముందే పాత మోడల్‌కు భారీ డిమాండ్
- ధరల పెంపు భయంతో కొనుగోలుదారుల పరుగులు
- టిమ్ కుక్ ప్రకటనతో మార్కెట్లో మారిన పరిస్థితి
- మెమొరీ చిప్‌ల ధరల ప్రభావం యాపిల్ ఉత్పత్తులపై
- ఐఫోన్ 17 కొనుగోళ్లలో అనూహ్య పెరుగుదల
- ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లలో స్టాక్ కొరత
- కొత్త సిరీస్ రాకముందే 'ఔట్ ఆఫ్ స్టాక్' పరిస్థితి

07

## నిందితుడు రాజ్‌కుమార్ ఆత్మహత్య

### ఘటనా స్థలంలో పాయిజన్ బాటిల్.. మేనమామ ఊరిలో బలవన్మరణం



- పోలీసుల వేటతో విషం తాగి రాజ్‌కుమార్ బలవన్మరణం
- షాబాద్ నరమేధం నిందితుడి కథ విషాదాంతం
- పంజర్ల శివారులో రాజ్‌కుమార్ మృతదేహం లభ్యం
- పాయిజన్ బాటిల్‌తో నిందితుడి ఆత్మహత్య అనుమానం
- 12 బృందాల గాలింపుతో తప్పించుకోలేక నిందితుడు
- షాబాద్ హత్యల ప్రధాన నిందితుడు మృతిగా లభ్యం
- పరారీలో ఉన్న రాజ్‌కుమార్ మృతి కలకలం
- షాబాద్ నరమేధం కేసుకు కీలక మలుపు

02

**భార్య, పిల్లల్ని అందుకే చంపాడు..**

05

## పార్టీ పేరు మార్చుకున్న చరిత్ర మీకే దక్కింది



- కేటీఆర్ వ్యాఖ్యలకు ఎంపీ చామల ఘాటు కౌంటర్
- బీఆర్ఎస్ పాలనపై చామల తీవ్ర విమర్శలు
- తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే: చామల
- కేసీఆర్ హామీలను గుర్తుచేసిన ఎంపీ చామల
- కాళేశ్వరం వైఫల్యంపై బీఆర్ఎస్‌ను నిలదీశారు
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని చామల ఆరోపణ
- తెలంగాణ ఉద్యమంపై కేటీఆర్‌ను ప్రశ్నించిన చామల
- కేసీఆర్ కుటుంబంపై చామల విమర్శల దాడి
- రేవంత్ ప్రభుత్వాన్ని అడ్డుకోవద్దన్న ఎంపీ చామల
- బీఆర్ఎస్ దోపిడీని ప్రజలు గుర్తించారన్న చామల

05

# గోదావరి జలాలే లక్ష్యం..

**ములుగు,ఫ్లాష్ ఇండియా :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం సమక్క సాగర్ ప్రాజెక్టును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్న మంత్రులకు జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ లెనిన్ వస్సల్ టోప్పో ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత సమక్క బ్యారేజ్, దేవాదుల ప్రా-జెక్టు పనులను పరిశీలించిన మంత్రులు గోదావరి జలాల వినియోగం, కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు.

**గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తాం: భట్టి విక్రమార్క**

కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గోదావరి జలాలను సాధ్యమైనంత మేర వినియోగించుకోవాలని నిర్ణయించిందన్నారు. సమక్క బ్యారేజ్‌లో గేట్లు మూసివేయడం వల్ల 71 మీటర్ల ఎత్తులో నీటి నిల్వలు ఉన్నాయని, అందువల్ల దేవాదుల ప్రాజెక్టు ద్వారా 7 మోటార్లతో నీటిని ఎత్తిపోస్తున్నామని చెప్పారు. కన్నెపల్లి పంప్‌హౌస్ ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించే వారికి వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. మేడిగడ్డ వద్ద గేట్లు మూసివేస్తే బ్యారేజ్‌కు ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారని, వారి సూచనలను పాటిస్తున్నామని తెలిపారు. పారే నీటినే ఎత్తుకునే అవకాశం ఉంటే మూడు బ్యారేజీలు ఎందుకు నిర్మించారో మాజీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికల ఆధారంగానే ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

**22 రిజర్వాయర్లకు యాక్షన్ ప్లాన్: పొంగులేటి**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 22 రిజర్వాయర్ల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని వెల్లడించారు. సమక్క బ్యారేజ్‌లో నీటిని నిల్వ చేస్తే పంపింగ్ సులభమవుతుందని చెప్పారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నుంచి ప్రవహించే నీటిని పంపింగ్ చేసే అవకాశం ఉన్నప్పుడు భారీ బ్యారేజీల నిర్మాణం ఎందుకు చేపట్టారో మాజీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, ఇంజినీర్ల సూచనల మేరకే ప్రభుత్వం వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. గతంలో నిర్మించిన అనేక డ్యామ్‌లు సురక్షితంగా ఉండగా.. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన బ్యారేజీలు మాత్రం నాణ్యత సమస్యలతో నిలిచిపోయాయని ఆరోపించారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా సాగు, తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**మేడిగడ్డ వద్ద నీరు నిల్వ చేస్తే ప్రమాదం: ఉత్తమ్ కుమార్ రెడ్డి**

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. కాళేశ్వరం నీటిని ఉపయోగించకుండానే గత ఏడాది 84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని చెప్పారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల్లో నాణ్యత లోపాలు ఉన్నాయని నిపుణుల కమిటీ ఇప్పటికే నివేదించిందని తెలిపారు. మేడిగడ్డ వద్ద నీటిని నిల్వ చేయొద్దని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ గత ప్రభుత్వ హయాంలోనే సూచించిందని గుర్తుచేశారు. డిజైన్ మా-ర్పులు, నాణ్యతా లోపాల కారణంగానే ప్రస్తుతం ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. మేడిగడ్డపై ఐఐటీ బాంబే నిపుణులతో పాటు సైన్యం సహకారంతో సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తున్నామని.. మరమ్మతులకు అవసరమైన నివేదికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇచ్చి పనులు పూర్తి చేస్తున్నామని, ప్రస్తుతం 7 పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నామని చెప్పారు.



## గద్వాల కాంగ్రెస్‌లో మరోసారి వర్గపోరు

**జోగులాంబ గద్వాల ,ఫ్లాష్ ఇండియా :** జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీలో మరోసారి వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి. దరూర్ మండలంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటన సందర్భంగా నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమంలో వివాదం చోటుచేసుకుంది. కార్యక్రమంలో ఆవిష్కరించిన శిలాఫలకంపై తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సరిత తిరుపతయ్య పేరు లేకపోవడంతో ఆమె అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. తన పేరు శిలాఫలకంపై ఉండాల్సి ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగానే తొలగించారని సరిత ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పార్టీ కార్యక్రమాల్లో తనను పదేపదే అవమానిస్తున్నారని ఆరోపిస్తూ ఆమె కార్యక్రమం మధ్యలోనే వెళ్లిపోయినట్లు సమాచారం. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనతో గద్వాల కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. కార్యక్రమం అనంతరం మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు సరిత తిరుపతయ్య నివాసానికి వెళ్లి ఆమెతో మాట్లాడినట్లు సమాచారం.

# నిందితుడు రాజ్‌కుమార్ ఆత్మహత్య

**పంజర్ల,ఫ్లాష్ ఇండియా :** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని దైవాలగూడ గ్రామంలో ఒకే రాత్రి ఆరుగురిని కిరాతకంగా నరికి చంపి, రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్ కథ విషాదాంతమైంది. గత రెండు రోజులుగా పోలీసుల కళ్లుగప్పి పరారీలో ఉన్న రాజ్‌కుమార్ చివరకు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండల పరిధిలోని పంజర్ల గ్రామ శివారులో అతడి మృతదేహం లభ్యమవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

**ఘటనా స్థలంలో పాయిజన్ బాటిల్..**

పోలీసుల కథనం ప్రకారం.. పంజర్ల గ్రామ శివారు ప్రాంతంలో ఒక వ్యక్తి మృతదేహం పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడిని షాబాద్ నరమేధం కేసులో మోస్ట్ వాంటెడ్ నిందితుడిగా ఉన్న రాజ్‌కుమార్‌గా గుర్తించారు. మృతదేహం పక్కనే పాయిజన్ బాటిల్ లభ్యం కావడంతో, పోలీసుల వేట తీవ్రమవ్వడం, ఎటూ తప్పుకుపోయే అవకాశం లేకపోవడంతో అతడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

**మేనమామ ఊరిలో బలవన్మరణం**

అయితే, హత్యలు జరిగిన తర్వాత నిందితుడిని పట్టుకునేందుకు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీసులు సుమారు 12 ప్రత్యేక బృందాలతో విస్తృతంగా గాలింపు చేపట్టారు. అంతేకాకుండా అతడి ఆచూకీ తెలిపిన వారికి రూ.2 లక్షల నగదు బహుమతిని కూడా ప్రకటించారు. పోలీసుల గాలింపు తీవ్రమవడంతో ఎక్కడా ఆశ్రయం దొరకక, చివరకు కొత్తూరు మండలంలోని తన మేనమామ ఊరైన పంజర్లకు రాజ్‌కుమార్ చేరుకున్నాడు. అక్కడే గ్రామ శివారులోకి వెళ్లి విషం తాగి ప్రాణాలు తీసుకున్నాడు. తనపై పోక్సో కేసు పెట్టారనే కక్షతో కన్నబిడ్డలు, భార్యతో సహా ఆరుగురిని పొట్టనబెట్టుకున్న కిరాతకుడు.. చివరకు ఇలా పాయిజన్ తాగి శవమై తేలడంతో కేసు దాదాపు ముగిసినట్లయింది. ఈ మేరకు పోలీసులు రాజ్‌కుమార్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# యునాని వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** రాష్ట్రంలో యునాని వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేసి, వారికి అత్యంత నాణ్యమైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సెక్రటేరియట్‌లో ఇవాళ నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయుష్ శాఖ పనితీరు, నిజామియా టిబ్బీ హాస్పిటల్‌లో అందుతున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, నిర్మాణ పనులు మరియు భవిష్యత్ కార్యాచరణపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు.

**జనవరి నాటికి ఓపీ బ్లాక్, ఫార్మసీ భవనం పూర్తి కావాలి**

హైదరాబాద్‌లోని ప్రభుత్వ నిజామియా టిబ్బీ కాలేజీ, నిజామియా జనరల్ హాస్పిటల్ రాష్ట్రంలోనే యునాని వైద్య సేవలకు ప్రతిష్ఠాత్మక సంస్థలని మంత్రి పేర్కొన్నారు. వాటి అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. హాస్పిటల్‌లో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఓపీ బ్లాక్, ఫార్మసీ భవనం పనులను వేగవంతం చేయాలని టీజీఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజనీర్‌ను మంత్రి ఆదేశించారు. వచ్చే జనవరి నాటికి ఈ నిర్మాణ పనులన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదవిధంగా హాస్పిటల్‌లో డాక్టర్లు, టీచింగ్ ఫాకల్టీ, ఇతర సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల వైద్య సేవలు, విద్యా కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం పడకుండా చూడాలని మంత్రి స్పష్టం చేశారు. వెంటనే ఖాళీల భర్తీకి అవ-సరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించారు. యునాని డిస్పెన్సరీలు, హాస్పిటల్స్‌లో అవ-సరమైన మందులు, పరికరాలు, మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**రూ.52.50 కోట్లతో వారసత్వ భవనాల పునరుద్ధరణ**

ఈ సమావేశంలో ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు మాట్లాడుతూ.. ఆయుష్‌లో గతేడాది 138 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయడంతో, డాక్టర్ల కొరత తీరిందన్నారు. నిజామియా టిబ్బీ కాలేజీ, నిజామియా జనరల్ హాస్పిటల్ వారసత్వ భవనాల పునరుద్ధరణ, కొత్త భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.52.50 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు వివరించారు. అవసరమైన యునాని మందుల కొనుగోలు, పంపిణీ కూడా నిరంతరాయంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర స్థాయి యునాని డ్రగ్ తయారీ యూనిట్ ఏర్పాటుకు సిద్ధం చేసిన ప్రాజెక్టు ప్రతిపాదనను వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. మౌలాలిలోని ప్రభుత్వ యునాని డిస్పెన్సరీ భవనానికి సంబంధించిన సమస్యలను పరిశీలించి, అక్కడ యునాని వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవ-సరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు, నిజామియా టిబ్బీ హాస్పిటల్ సూపరింటెండెంట్ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఆర్మీ వాహనాలైనా టోల్ కట్టాల్సిందే

**గన్నేరువరం,ఫ్లాష్ ఇండియా :** రాజీవ్ రహదారి రేణిగుంట టోల్ ప్లాజా వద్ద ఆర్మీ వాహనాలకు సైతం టోల్ కట్టాల్సిందే అని సిబ్బంది భీష్మించుకొని కూర్చోవడంతో ఆర్మీ కంటైనర్లు టోల్ ప్లాజా లో నిలిచిపోవడంతో కిలోమీటర్ల మేర వాహనాలు రాజీవ్ రహదారి రేణిగుంట టోల్ ప్లాజా వద్ద నిలిచిపోయాయి. ఆర్మీ వాహనాల రవాణాకు దేశంలో ఏ రహదారి పైన టోల్ కట్టాల్సిన అవసరం లేదని నిబంధనను లెక్కచేయకుండా టోల్ కట్టాల్సిందే అని డిమాండ్ చేయడంతో ఆర్మీ అధికారులు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు ఆర్మీ వాహనాలకు టోల్ కట్టేది లేదని టోల్గేట్ లో నే నిలిపివేసి సిబ్బంది భీష్మించుకుని ఉండడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. హైదరాబాదుకు వెళ్లాల్సిన ప్రయాణికులు టోల్ ప్లాజా సిబ్బంది నిర్వాకంతో గంటల తరబడి ట్రాఫిక్ లో ఇరుక్కున్నారు. ట్రాఫిక్ జామ్ విషయం తెలుసుకున్న ఎల్ఎండి పోలీసులు చివరకు టోల్ ప్లాజా సిబ్బందితో మాట్లాడి ఆర్మీ వాహనాలను పంపించడంతో నెమ్మదిగా ట్రాఫిక్ కదిలింది. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కున్న ప్రయాణికులు టోల్ ప్లాజా సిబ్బంది నిర్వాకంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తిగా ధనార్జ నే ధ్యేయంగా టోల్ ప్లాజా సిబ్బంది ప్రవర్తిస్తున్నారని, అధికారులు ఈ విధమైన సంఘటనలు ఎదురు కాకుండా టోల్ ప్లాజా సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ బాధితులు డిమాండ్ చేశారు.

# హస్తినకు సీఎం రేవంత్ రెడ్డి..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఢిల్లీ పర్యటనకు బయలుదేరనున్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన కీలక ప్రాజెక్టుల పర్మిషన్లు, నిధుల సాధనతో పాటు పార్టీ అంతర్గత వ్యవహారాలపై చర్చించేందుకు ఈ పర్యటన ఖరారైంది. ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల అంశం చర్చకు రానున్నట్లుగా తెలుస్తోంది. గోదావరి, కృష్ణా బేసిన్లలోని పెండింగ్ ప్రాజెక్టుల క్లియ= ఒన్స్‌లు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అంతరాష్ట్ర జల వివాదాలపై కేంద్ర పెద్దలతో సీఎం ప్రత్యేకంగా భేటీ కానున్నారు.. అదేవిధంగా హైదరాబాద్ మెట్రో రైల్ రెండో దశ వి స్తరణ అంశంపై కూడా సీఎం స్పెషల్ ఫోకస్ పెట్టరు. ఈ మేరకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ పెద్దలను కలిసి మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన కేంద్ర వాటా నిధులు, అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరనున్నారు. ముఖ్యంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, ఫ్యూచర్ సిటీ మెట్రో లైన్ల ప్రతిపాదనలను కేంద్రం ముందు పెట్టనున్నారు.

**నామినేటెడ్ పదవులపై ఏఐసీసీ పెద్దలతో భేటీ**

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన రాజకీయ ప్రాధాన్యత కూడా సంతరించుకుంది. రాష్ట్రంలో చాలాకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న పలు కార్పొరేషన్ల నామినేటెడ్ పదవుల భర్తీపై సీఎం, ఏఐసీసీ అగ్రనేతలతో చర్చించే అవకాశం ఉంది. పార్టీ కోసం కష్టపడిన సీనియర్లు, ఇతర ముఖ్య నేతలకు పదవుల కేటాయింపునకు సంబంధించిన తుది జాబితాను అధిష్టానానికి అందజేయబోతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.



## గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కొత్తగూడెం,ఫ్లాష్ ఇండియా :** మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు గంజాయి వినియోగం, విక్రయం, రవాణాపై కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక తనిఖీల్లో భాగంగా లక్ష్మీదేవిపల్లి పోలీసులు గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లోతువాగు ప్రాంతంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన పోలీసులు ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో వారు గంజాయి సేవించినట్లు నిర్ధారణ కావడంతో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం గంజాయి వల్ల కలిగే ఆరోగ్య, మానసిక, కుటుంబ, సామాజిక దుష్పరిణామాలపై వారికి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు.

**యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని..**

భవిష్యత్తులో మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచిస్తూ, గౌరవ న్యాయస్థానం ఆదేశాల మేరకు వారిని డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నియంత్రణ విషయంలో పోలీసులు ఎలాంటి రాజీ పడబోరని స్పష్టం చేశారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఒకవైపు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే, మరోవైపు మాదకద్రవ్యాలకు సంబంధించిన చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజలు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల యా-జమాన్యాలు మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసులకు సహకరించాలని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో చుంచుపల్లి సీఐ ఆర్. వెంకటేశ్వర్లు, ఎస్సై అఖిలతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిధుల పూర్తి వినియోగం


**చేవెళ్ల,ఫ్లాష్ ఇండియా :** ప్రభుత్వం ద్వారా వచ్చే వివిధ రకాల నిధులను వంద శాతం సద్వినియోగం చేసుకుంటూ, చేవెళ్ల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి శాయశక్తులా కృషి చేస్తామని చేవెళ్ల నియోజకవర్గ శాసనసభ్యులు కాలే యాదయ్య స్పష్టం చేశారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డులో సోమవారం పలు అభివృద్ధి పనులను ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ గోపాల్ రెడ్డి తన సొంత నిధులు రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన బిటి రోడ్డును ఎమ్మెల్యే కాలే యాదయ్య రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ సాధారణ నిధులు రూ. 5 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు చేశారు. ఈ సందర్భంగా పామెన గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు కూడా ఆయన ప్రారంభించిరు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ...ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతులు మీదిగా పని ప్రారంభించారు. నాలుగు రోజులలోనే రోడ్డుపనులు పూర్తయ్యాయి.

**గోపాల్ రెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య..**

ప్రభుత్వం అందిస్తున్న నిధులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా సొంతంగా చొరవ తీసుకుని గ్రామాల అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయం. కౌన్సిలర్ గోపాల్ రెడ్డి తన సొంత నిధులు రూ. 25 లక్షలు వెచ్చించి బిటి రోడ్డు నిర్మించడం ఆయనకు ప్రజలపై ఉన్న నిబద్ధతకు నిదర్శనం. ప్రతి ఒక్కరూ ఇలాగే వార్డుల ప్రగతికి భాగస్వాములు కావాలి. మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రహదారుల నిర్మాణం, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నాం. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసమే ఇందిరా మహిళా భవనాన్ని అందుబాటులోకి తెచ్చాం. రాబోయే రోజుల్లో చేవెళ్ల మున్సిపాలిటీని మరింత సుందరంగా, సకల సదుపాయాలతో తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఫ్లాష్ ఇండియా దినపత్రిక బుక్ చేసుకోవాలి అనుకుంటున్నారా లేదా
మీ వ్యాపార ప్రకటనల కోసం మమ్మల్ని సంప్రదించండి
7730032999
flashindiadaily@gmail.com

# సంపాదకీయం




## పెరిగిన అవినీతి దందా..?

రాష్ట్రంలోని భూములు ఆన్‌లైన్‌లో రికార్డుకు ముందు, ఆ తర్వాత అవినీతి పెరిగిందా? తగ్గిందా? అనేది తెలియాల్సి ఉంది. సాధారణంగా తెలంగాణ, ఇతర రాష్ట్రాల మధ్య చాలా తేడా ఉంది. ఇక్కడి ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చాలా కష్టం. ఇక్కడ ఉన్నన్ని రకాల భూములు మరెక్కడా లేవు. పైగా పట్టాలు, అసైన్డ్ ల్యాండ్స్ కూడా అనేకం ఉన్నాయి. అంతకుమించిన వివాదాలు చుట్టుముట్టాయి. మిగతా రాష్ట్రాల మాదిరిగా డిజిటలైజేషన్ పద్ధతినే అనుసరిస్తామంటే కుదిరేటట్టు కనిపించడం లేదన్న అభిప్రాయం వినిపిస్తుంది. ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ వర్సిటీ అధ్యయనం ప్రకారం డిజిటలైజేషన్ కేవలం ఒక టూల్‌గా ఉపయోగించుకోవాలి. మాన్యువల్ రికార్డ్ మెయింటెయిన్ చేయాల్సిందేనని స్పష్టంచేశారు. పైగా డిజిటలైజేషన్ ఫైనల్ అనుకుంటే పొరపాటే. అందుకే ఇప్పుడు రెవెన్యూ శాఖలో అవినీతి ఎప్పటి నుంచి పెరిగిందన్న చర్చ నడుస్తోంది. ఆన్ లైన్(డిజిటలైజేషన్) ముందు, తర్వాత ఏ విధంగా ఉంది? అప్పుడు ఎక్కువగా పొరపాట్లు చోటు చేసుకున్నాయా? ఇప్పుడు ఎక్కువగా ఉన్నాయా? జనం ఎప్పటి నుంచి ఇబ్బందులకు గురవుతున్నారు? కేసీఆర్ హయాంలో చోటు చేసుకున్న భూ రికార్డుల ప్రక్షాళన దుర్వినియోగమైంది. మాన్యువల్‌గా రికార్డులు నిర్వహించినప్పటి కంటే ఇప్పుడే అవినీతి తారాస్థాయికి చేరిందనేది అంగీకరించాల్సిందే.

**ఏండ్లు తిరిగినా సాల్వ్ కాదు..**

అప్పుడు నెలలో అయ్యే పని.. ఇప్పుడు ఏండ్లుగా ఆఫీసుల చుట్టూ తిరిగినా కావడం లేదు. పైగా టెక్నికల్ ఇష్యూస్, అధికారాల కేంద్రీకరణ.. అన్నింటికీ మించి గ్రామం నుంచి హైదరాబాద్ దాకా తిరగాల్సిందే. అందుకే 'భూ భారతి, ధరణి పోర్టల్‌లో జరుగుతున్న పరిణామాలు చూస్తూ ఉంటే కంప్యూటర్ రికార్డులు వద్దు, మాన్యువల్ రికార్డే ముద్దు అనిపిస్తుంది. అందుకే నేను ఎప్పటి నుంచో చెప్తూ వస్తున్న కంప్యూటర్ రికార్డులతో పాటు సంవత్సరానికి ఒకసారి ఆ రికార్డుని ప్రింట్ తీసి పెట్టమని. ఏడాదికి ఒక్కసారి మాన్యువల్ కాపీని రైతులకు ఇవ్వమని' అని భూ భారతి చట్టం రూపకర్త భూమి సునీల్ ఆవేదన వ్యక్తం చేశారు.

**ఏడాదికోసారి ఏది?**

సంవత్సరానికి ఒక్కసారైనా ప్రింట్ రికార్డు(మాన్యువల్)ను ప్రజల ముందు ఉండడం లేదు. ప్రతి గ్రామంలో ప్రింట్ తీసి రైతులు పరిశీలించు కోవడానికి అవకాశం ఎందుకు ఇవ్వడం లేదు? ఇది భూ భారతి చట్టంలోనే ఉన్న అంశం. దాన్ని రెవెన్యూ అధికారులు ఎందుకు అమలు చేయడం లేదు? ధరణి చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టే సమయంలో అప్పటి సీఎం కేసీఆర్ కూడా గ్రామాల్లో రికార్డు ఉండాలన్నారు. అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు మాన్యువల్ రికార్డును జనం ముందు ఉంచడం ద్వారా కలిగే ప్రయోజనాలను మరిచాయి. 1994 వరకు ప్రతి ఏటా జమాబందీ జరిగేది. గత ఏడాది, ఇప్పటి భూముల లెక్క సరిపోయిందా? లేదా? ఎవరి భూమి, ఎవరి పేరిట మారుతుంది? దీన్ని సరి చూసుకోవడం వల్ల ప్యూరిఫైడ్ ఆర్వోఆర్ రూపొందేది. ఎప్పుడైతే డిజిటలైజేషన్ ప్రాధమ్యాలుగా మారాయో, అప్పటి నుంచి మాన్యువల్ రికార్డు అనేదే లేకుండా పోయింది. ప్రతి రెవెన్యూ 1బి రికార్డు గ్రామం, మండలం, డివిజన్, జిల్లా, సీసీఎల్ఏ కేంద్రాల్లో ఉండాలన్నది ఇలాంటి ట్యాంపరింగ్ జరగకుండా ఉండేందుకే. ఇదంతా గుర్తించిన తర్వాత భూభారతి చట్టంలో ప్రతి ఏటా ప్రింట్ కాపీని ప్రజలకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అది కూడా అమలు చేయడంలో అధికారులు ఫెయిలయ్యారు.

**బండారం బయటపడుతుందనే..**

ప్రతి ఏడాదిలో ఒకసారి రెవెన్యూ రికార్డును ప్రజల ముందు ఉంచితే ఎక్కడ తాము చేసిన అవినీతి, అక్రమాలు బయట పడుతాయోనని అధికారులు భయపడుతున్నారు. అందుకే జీపీవో నుంచి సీసీఎల్ఏ వరకు మాన్యువల్ రికార్డును భూ హక్కుదారుల ముందు ఉంచేందుకు ససేమిరా అంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరి భూమి ఎవరు కొన్నారు? ఎప్పుడు కొన్నారు? అనేది జనానికి అర్ధమవుతుంది. ఇదేం దాచి పెట్టే విషయం కానప్పుడు కొనుగోలుదారుల కంటే ఎక్కువగా అధికారులే గోప్యతను పాటిస్తున్నారు. వాస్తవ పరిస్థితులకు భిన్నంగా డిజిటలైజేషన్‌పైనే ఆధారపడడం ద్వారా సాఫ్ట్‌వేర్ లోపాలను ఆసరాగా చేసుకొని ఏకపక్షంగా భూములను రాసుకునే దాకా వచ్చింది. అవినీతిని తగ్గించడానికి ఈ డిజిటలైజేషన్ ఎంత ఉపయోగపడుతుందో తెలియదు. కానీ మాన్యువల్‌గా అప్లికేషన్ తీసుకోవడం అనివార్యమని, లక్షలాది మంది బాధితులకు న్యాయం చేయాలంటే ఇదొక్కటే సరైన మార్గంగా కనిపిస్తుందంటున్నారు. సెక్రెటేరియేట్‌లో కూర్చొని రివ్యూ చేసే వారికి డిజిటలైజేషన్‌లో తెలంగాణ ముందు వరుసలో ఉందని, ఇప్పుడు వెనక్కి వెళ్తామనే ఐఏఎస్ అధికారులు సమీక్షించుకోవాలి. అవినీతి, అక్రమాలు లేని భూ పరిపాలనకు మెరుగైన చర్యలు తీసుకోవాలి.

**అప్పుడూ ఇప్పుడూ తప్పులే..**

ధరణి అమలైనప్పుడు చాలా వివరాలు తప్పుగా నమోదయ్యాయి. ప్రతి ఊరిలో వంద మందికి పైగా రైతులకు సంబంధించిన భూమి వివరాలు సరిగా నమోదు చేయలేదు. 45 రకాల సమస్యలు ఏర్పడ్డాయి. సమస్యల పరిష్కారం క్లిష్టంగా, రైతులకు భారంగా మారింది. భూ భారతిలో ఆ రికార్డును సరి చేయకుండానే మొదలు పెట్టారు. అవే తప్పులు రిపీట్ అవుతూనే ఉన్నాయి. ధరణి, భూ భారతిలో డేటా కరెక్షన్ కోసం కూడా లక్షల్లో అప్లికేషన్లు దాఖలయ్యాయి. భూ రికార్డుల సమస్యలు తీరాలంటే భూముల రీ సర్వే చేయాలి. అంతకు ముందే కొత్త రికార్డులను రూపొందించుకోవడం సమస్యకు సమగ్ర, శాశ్వత పరిష్కారం. ఈ లోపు ప్రజల భాగస్వామ్యంతో భూ భారతిలో ఉన్న తప్పులను గుర్తించాలి. గ్రామాల్లో సదస్సులు/కోర్టులు నిర్వహించి రికార్డులను సరిచేయాలి. ప్రతి సంవత్సరం జమాబందీ నిర్వహించి రికార్డుల్లో తప్పులుంటే సరి చేయాలి. భూ భారతిలో భూముల రికార్డులతో కూడిన 'భూమి రికార్డుల కిట్'ను ప్రతి రైతుకూ అందించాలి. కంప్యూటర్ రికార్డు భూ యజమానికి తెలియకుండా ఎలాంటి మార్పు జరిగే వీలులేని విధంగా రూపొందించాలి. కాగితాల్లో ఉన్నా, కంప్యూటర్‌లో ఉన్నా అవి కేవలం రికార్డులు మాత్రమే. ఈ రికార్డులను వినియోగించుకునే దాన్ని బట్టే సమస్యల పరిష్కారం, హక్కుల రక్షణ ఉంటుంది. రికార్డుల కంప్యూటరీకరణ తో పాటు చట్టాల్లో మార్పులు, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ, మెరుగైన భూపరిపాలనకు యంత్రాంగం ఏర్పాటు జరగాలి.

**డిజిటలైజేషన్‌తోనే అవినీతి దందా?**

2017 నుంచి భూ పరిపాలన డిజిటలైజేషన్ వైపు పూర్తిగా మారింది. అప్పటి నుంచే అవినీతి దందా? మొదలైంది. భూముల ధరలు పెరిగిన తర్వాత రికార్డులను మార్చే దాకా చేరింది. మాన్యువల్ గా రికార్డులు ఉన్నప్పుడు గ్రామ స్థాయిలోనే అధికారులు అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఉండేవి. ఇప్పుడు డిజిటలైజేషన్ తర్వాత లంచాలు లేకుండా పని అవుతుందని, చట్టం ప్రకారం నిర్దిష్ట సమయంలోనే పని చేస్తున్నారని చెప్పే వారి సంఖ్య ఒక్క శాతం కూడా లేదు. అందుకే ఏ అధికారి ఏసీబీకి చిక్కినా, ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని విచారించినా రూ.వందల కోట్లు ఆస్తులు బయటపడుతున్నాయి. వీరిలో రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది ఎక్కువ. అందుకే భూ భారతి చట్టంలోని ప్రతి అంశాన్ని వెంటనే అమలు చేయాలి. కొన్నింటికి మాత్రమే రూల్స్ జారీ చేశారు. చాలా అంశాలను మరుగున పెట్టారు. అప్పీల్ వ్యవస్థ, ట్రిబ్యునల్ వ్యవస్థల ఏర్పాటు, నిర్వహణ వంటివి ఆచరణలో పెట్టలేదు. అలాగే ప్రతి ఏడాది జమాబందీ నిర్వహించి రికార్డుల్లో తప్పులుంటే సరి చేయాలని, కనీసం రికార్డును జనం ముందు ఉంచాలని చట్టంలోనే ఉంది. కానీ, అధికారులు మాత్రం దానికి ససేమిరా అంటున్నారు.

# ఎన్నికల ఎత్తుగడా?

తెలంగాణ రాజకీయాల్లో ఉమ్మడి పాలమూరు జిల్లా మరోసారి కేంద్రబిందువుగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడం, రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అధికార కాంగ్రెస్ పార్టీ ఈ జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించడం రాజకీయంగా సహజ పరిణామమే. అయితే ప్రస్తుతం జిల్లాలో కనిపిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, వరుస మంత్రుల పర్యటనలు, నిధుల కేటాయింపులు, సంక్షేమ కార్యక్రమాల అమలు కేవలం ఎన్నికల వ్యూహంలో భాగమా? లేక నిజంగా దశాబ్దాలుగా వెనుకబడిన పాలమూరును అభివృద్ధి పథంలో నడిపించే ప్రయత్నమా? అనే ప్రశ్నకు సమాధానం ప్రజలే చెప్పాల్సి ఉంది. ఉమ్మడి పాలమూరు జిల్లా తెలంగాణ ఏర్పడక ముందు నుంచే వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు పొందింది. వలసల జిల్లా అనే ముద్రను మోసిన ఈ ప్రాంత ప్రజలు సాగునీటి కొరత, తాగునీటి సమస్యలు, ఉపాధి అవకాశాల లేమితో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కృష్ణా జలాల వినియోగం, తుంగభద్ర పరివాహక ప్రాంత అభివృద్ధి వంటి అంశాలు రాజకీయ చర్చలకే పరిమితమయ్యాయనే విమర్శలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సొంత జిల్లాగా పాలమూరుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం సహజమే అయినప్పటికీ, ఆ ప్రాధాన్యం ఫలితాలు ఎంత వరకు ప్రజలకు చేరుతున్నాయనేదే అసలు పరీక్ష. ఇటీవలి నెలల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి పాలమూరుపై ప్రత్యేక దృష్టి సారించిన తీరు స్పష్టంగా కనిపిస్తోంది. జిల్లాలో వరుసగా మంత్రుల పర్యటనలు, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, కొత్త రోడ్ల నిర్మాణాలు, సంక్షేమ పథకాల ప్రారంభోత్సవాలు నిరంతరం కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పలుమార్లు జిల్లాలో పర్యటించి అధికారులను నేరుగా సమీక్షించడం, ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించడం, నిధుల కేటాయింపుపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం ప్రభుత్వం ఈ జిల్లాను అత్యంత ప్రాధాన్యంతో చూస్తోందనే సంకేతాలను ఇస్తోంది. ముఖ్యమంత్రి గతంలో చేసిన ఒక వ్యాఖ్య ఇప్పుడు రాజకీయంగా మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. "ముఖ్యమంత్రి అవకాశం పాలమూరుకు వచ్చింది. వడ్డించే స్థానంలో నేను ఉన్నాను. ఇప్పుడు నా జిల్లాను అభివృద్ధి చేసుకోకుంటే ఇంకెప్పుడూ చేసుకోము" అని ఆయన చెప్పడం రాజకీయంగా ఎంత చర్చనీయాంశమైందో అంతే స్థాయిలో ప్రజల్లోనూ ఆశలు రేకెత్తించింది. జిల్లాకు భారీగా నిధులు కేటాయించాలని మంత్రులను కోరడం, ప్రతి శాఖ పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించడం వంటి చర్యలు ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అయితే అధికార పార్టీ వ్యూహం కేవలం అభివృద్ధితోనే పరిమితం కాలేదనే విషయం కూడా స్పష్టమవుతోంది. ప్రతిపక్ష బీఆర్ఎస్ జిల్లాలో రాజకీయంగా పునరుద్ధరణకు ప్రయత్నిస్తున్న ప్రతిసారి అధికార పార్టీ మరింత చురుకుగా స్పందిస్తోంది. బీఆర్ఎస్ నాయకులు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, పెండింగ్ సాగునీటి పనులు, కృష్ణా జలాల సమస్యలపై పాదయాత్రలు, ప్రజా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రకటించగానే ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగుతోంది. ముఖ్యమంత్రి స్వయంగా ప్రాజెక్టులను సందర్శించడం, అధికారులు, ఇంజినీర్లతో సమీక్షలు నిర్వహించడం, పనులు వేగవంతం చేయాలని ఆదేశించడం ద్వారా ప్రతిపక్షం లేవనెత్తే అంశాలను ముందుగానే ఎదుర్కొనే ప్రయత్నం చేస్తోంది. అలాగే ఆర్డీఎస్, తుంగభద్ర, కృష్ణా జలాల అంశాలపై బీఆర్ఎస్ నాయకులు ప్రజల్లో చర్చ ప్రారంభించే ప్రయత్నం చేసిన సందర్భంలో అదే రోజున పలువురు మంత్రులను జిల్లాలో పర్యటింపజేయడం కూడా అధికార పార్టీ రాజకీయ వ్యూహంలో భాగంగానే కనిపిస్తోంది. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ ప్రతిపక్షానికి రాజకీయంగా అవకాశం ఇవ్వకుండా చూసే ప్రయత్నం జరుగుతోందనే విశ్లేషణ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. రాజకీయాల్లో ఇలాంటి వ్యూహాలు కొత్తవి కావు. అధికారంలో ఉన్న ప్రతి పార్టీ తన బలమైన ప్రాంతాలను మరింత బలోపేతం చేసుకోవాలని ప్రయత్నిస్తుంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా జరగడం గతంలోనూ అనేక రాష్ట్రాల్లో కనిపించిన పరిణామమే. అయితే ప్రజాస్వామ్యంలో అధికార పార్టీ ఎంత చురుకుగా పనిచేస్తుందో, ప్రతిపక్షానికి కూడా తన అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉండాలి. అధికార బలంతో ప్రతిపక్ష కార్యక్రమాలను రాజకీయంగా నిర్వీర్యం చేయడం కంటే, ప్రజా సమస్యలను పరిష్కరించడం ద్వారా విశ్వాసాన్ని గెలుచుకోవడమే ఆరోగ్యకరమైన రాజకీయ సంస్కృతి. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే అభివృద్ధి అనేది కేవలం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, పర్యటనలతో ముగిసిపోకూడదు. నిజమైన అభివృద్ధి అంటే ప్రకటించిన ప్రాజెక్టులు సమయానికి పూర్తవడం, రైతుకు సాగునీరు అందడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, పారిశ్రామిక పెట్టుబడులు రావడం, గ్రామీణ రహదారులు మెరుగుపడడం, ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యాసంస్థలు నాణ్యమైన సేవలు అందించడం. పాలమూరు ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సాగునీటి కలలు నిజమైతేనే ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు పూర్తి అర్థం ఉంటుంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతి ఏడాది ఉమ్మడి పాలమూరుకు భారీ మొత్తంలో నిధులు కేటాయిస్తామని ప్రకటిస్తోంది. ఈ నిధులు వాస్తవంగా ఏ రంగాలకు వెళ్తున్నాయి? వాటి వినియోగం ఎంత పారదర్శకంగా ఉంది? ప్రాజెక్టులు నిర్ణీత గడువులో పూర్తవుతున్నాయా? అనే ప్రశ్నలకు కూడా సమాధానాలు రావాలి. కేవలం ప్రకటనలతో కాకుండా పనుల పురోగతిని ప్రజల ముందుంచే పారదర్శకత కూడా అంతే అవసరం. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్‌కూ ఇదొక కీలక పరీక్ష. గత పదేళ్ల పాలనలో పాలమూరుకు తాము చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడమే కాకుండా, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉంది. కేవలం విమర్శలకే పరిమితమైతే ప్రజల్లో విశ్వసనీయత పెరగదు. ప్రత్యామ్నాయ అభివృద్ధి దృక్పథాన్ని ప్రజలకు వివరించగలిగితేనే ప్రతిపక్ష పాత్ర సమర్థవంతంగా ఉంటుంది. అదే విధంగా బీజేపీ కూడా జిల్లాలో తన రాజకీయ విస్తరణ కోసం ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయాల్సి ఉంటుంది. పాలమూరు జిల్లా రాజకీయంగా ఎంత ముఖ్యమైనదైనా, రాష్ట్రంలోని ఇతర వెనుకబడిన జిల్లాల అభివృద్ధిని ప్రభుత్వం విస్మరించకూడదు. ఒక జిల్లాకు మాత్రమే అధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ప్రాంతీయ అసమానతలు పెరిగే ప్రమాదం ఉంటుంది. రాష్ట్ర సమగ్ర అభివృద్ధే ఏ ప్రభుత్వానికైనా నిజమైన విజయాన్ని తీసుకొస్తుంది. పాలమూరులో చేపడుతున్న అభివృద్ధి నమూనా ఇతర జిల్లాల్లోనూ అమలైతేనే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుంది. చివరికి ప్రజలు రాజకీయ వ్యూహాలను కాకుండా ఫలితాలను మాత్రమే గుర్తుంచుకుంటారు. ఎన్నికల ముందు జరిగిన పర్యటనలు, సభలు, ప్రకటనలు కాలక్రమంలో మరుగునపడిపోతాయి. కానీ పూర్తయిన ప్రాజెక్టులు, రైతు పొలానికి చేరిన నీరు, యువకుడికి లభించిన ఉద్యోగం, గ్రామానికి వచ్చిన రహదారి, మెరుగైన విద్యా-వైద్య సదుపాయాలు మాత్రం ప్రజల జీవితాల్లో శాశ్వత ముద్ర వేస్తాయి. అందుకే అభివృద్ధిని ఎన్నికల వ్యూహంగా కాకుండా పాలనా బాధ్యతగా ప్రభుత్వం భావించాలి. రాబోయే ఎన్నికల నాటికి ఉమ్మడి పాలమూరులో కాంగ్రెస్ తన రాజకీయ పట్టును నిలబెట్టుకోవాలనే ప్రయత్నం చేస్తుండటం స్పష్టమే. అయితే ఆ పట్టును నిలబెట్టేది రాజకీయ ఎత్తుగడలు కాదు, అభివృద్ధి ఫలితాలే. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలైతే ప్రజలే తిరిగి అధికారాన్ని అప్పగిస్తారు. లేకపోతే ఎంతటి వ్యూహాలు రచించినా ప్రజాస్వామ్యంలో తుది తీర్పు ఓటరుదే. అందుకే పాలమూరు రాజకీయాలకు అసలు గీటురాయి ఎన్నికల ప్రచారం కాదు; ప్రజల జీవితాల్లో కనిపించే అభివృద్ధే.

# ఎస్ఐఆర్‌పై ప్రజల్లో సందిగ్ధం

రాష్ట్రంలో ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ చాలా ప్రహసనంగా సాగుతోంది. 2002 ఓటరు జాబితాతోనే కొత్త చిక్కులు వచ్చాయని ఓటర్లు గగ్గోలు పెడుతున్నారు. నాటి ఓటరు లిస్టు ప్రకారం మ్యాపింగ్ చేయాల్సి ఉండగా.. చాలా మందికి ఓటు హక్కు లేదని తెలుస్తోంది. వివరాలు చూపించకపోవడంతో ఓటర్లు గందరగోళానికి గురవుతున్నారు. నాటి మ్యాపింగ్ ప్రకారం తమ పేరెంట్స్‌కు ఓటు హక్కు ఎక్కడ ఉంది? పోలింగ్ బూత్ ఎక్కడ? ఏ వార్డు? అనేది తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు బూత్ లెవల్‌ఆఫీసర్స్(బీఎల్ఓల) నిర్లక్ష్యంతో ఎస్ఐఆర్ ప్రక్రియ ఆలస్యమవుతోంది. ఇంకా అనేక మంది ఓటర్లుకు ఎన్యూమరేషన్ ఫారాలే అందలేదు. ఎన్నికల సంఘం మాత్రం లెక్కల్లో 99 శాతం ఫారాలు పంపిణీ చేసినట్టుగా చెబుతోంది. ఓటరుగా తమ పేరు జాబితాలో ఉండాలనే ఉద్దేశంతో ప్రజలు.. తమ బీఎల్ఓ పేరు, అడ్రసు, ఫోన్‌నెంబర్, ఆయన ఉండే ఇల్లు వంటి వివరాలు తెలుసుకొని మరీ ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకుంటున్నారు. పారదర్శకంగా ఫారాల పంపిణీ జరగకపోవడంతో ఓటర్లు ఎన్నికల సంఘం, ఉన్నతాధికారుల పనితీరుపై తీవ్రస్థాయిలో విరుచుకపడుతున్నారు.

**2002 ఓటరు జాబితాతో అసలు సమస్య**


చాలా మందికి 2002లో తమ ఓటు ఎక్కడుందనేది తెలీదు. ఏ పోలింగ్‌బూతులో ఉందో కనుక్కోవడం గగనంగా మారింది. సాంకేతిక పరిజ్ఞానం అంతగా తెలియని వారి కష్టాలు అంతా ఇంతా కాదు. అప్పుడు వారున్న నియోజకవర్గం, పోలింగ్‌బూత్ ఎక్కడో ఉందో తెలియక, గుర్తుచేసుకోలేక నానాఅవస్థలు పడుతున్నారు. కిరాయి ఇళ్లల్లో ఉండేవారు మారతూనే ఉంటారు. అలాంటి వారికి నాటి ఓటరుజాబితా మ్యాపింగ్ ఇప్పుడు ఎలా తెలుస్తుంది. నాడు ఓటు వేసామో లేదో కూడా కొందరికి గుర్తులేదని చెబుతున్నారు. ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునే వారు ఒకే దగ్గర ఉండకపోవడంతో ఇలాంటి సమస్యలు వస్తున్నాయని తెలిసింది. ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్లు 2002 ఓటరు జాబితాను మ్యాపింగ్‌చేయాల్సి ఉంటుంది. ఇది 'సర్' ప్రాథమిక నిబంధన. అయితే, ముఖ్యంగా పట్టణాల్లో ఉన్న ఓటర్లే తమ పేర్లు చూపించడం లేదని, ఎన్యూమరేషన్ ఫారాలు రాలేదని, వచ్చినా ఎలా ఫారమ్ ఫిల్ చేయాలో తెలీక ఇబ్బందులు పడుతున్నారు.

**ఈ నెల 24 డెడ్‌లైన్**

ఈ నెల 24తో ఎన్యూమరేషన్‌గడువు ముగియనుంది. కానీ ఇంకా ఫారాలే అందకపోవడంతో ఓటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు మాత్రం అంతా సాఫీగా నడుస్తోందని చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొందరు ఓటర్లు బీఎల్ఓల మీద మండిపడుతుండగా.. మరోవైపు బీఎల్ఓలు ఓటర్లను హెచ్చరిస్తున్నట్టుగా తెలిసింది. ఎన్యూమరేషన్ ఫారం పూర్తి చేసి ఇస్తేనే ఓటు హక్కు ఉంటుందని, లేదంటే భారత పౌరులు కాకుండా పోతారంటూ హెచ్చరిస్తున్నట్టు తెలిసింది. కొందరు ఓటర్లు 2002 ఓటరు జాబితాలో తమ పేర్లు దొరక్క ఇబ్బందులు పడుతూ ఎన్యూమరేషన్ ఫారాన్ని నింపి ఇవ్వడం లేదని సమాచారం. ఇదే విషయాన్ని బీఎల్ఓల దృష్టికి తీసుకెళ్తే.. ఫారమ్ ఇవ్వని వారికి ఓటు హక్కు రద్దు అవుతుందని, భారతీయులుగా ఇకపై గుర్తించబోరని హెచ్చరిస్తున్నట్టుగా తెలుస్తోంది. మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్‌లాంటి జిల్లాల్లో ఇంకా అనేక మందికి ఎన్యూమరేషన్‌ఫారాలు రాలేదని ఫిర్యాదు వస్తున్నాయి. ఈసీ మాత్రం సమాధానం చెప్పకుండా 99 శాతం ఫారాలు పంపిణీ చేశామని చేతులు దులుపుకుంటోంది.

**మైగ్రేషన్ ఎక్కువ**

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌జిల్లాల్లో ప్రాంతాలు మారిన వారే ఎక్కువ ఉన్నట్టు అధికారులు



గుర్తించారు. మేడ్చల్‌జిల్లాలో పరిశీలిస్తే ఇప్పటివరకు 15వేల మంది ఓటర్లు షిఫ్ట్ అయినట్టు తెలిసింది. 10 వేల మంది చనిపోయినట్టు లెక్కలు తేల్చారు. వేయి మంది వరకు ఇండ్లల్లో లేరని తేలింది. పట్టణాల్లో ఇళ్లు మారడం, మరికొందరు గ్రామీణ ప్రాంతాల్లోనే తమ ఓటును కొనసాగించడం తదితర కారణాలతో పట్టణాల్లో ఓటర్లు భారీగా తగ్గనున్నారు. దానిలో భాగంగానే ఎక్కువ మంది షిఫ్టింగ్ (వలసలు) పోతున్నట్టు గుర్తించారు.

**మ్యాపింగ్ లేకపోయినా ఫారమ్స్ నింపొచ్చు!**

2002 ఓటరు జాబితా ప్రకారం ఎన్నికల అధికారులు మ్యాపింగ్ చేస్తే తమ ఓటు హక్కుపై భరోసా ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అయితే, మ్యాపింగ్‌లేకపోయినా ఎన్యూమరేషన్‌ఫారాన్ని ఇవ్వవచ్చని అధికారులు సూచిస్తున్నారు. మ్యాపింగ్ కానీ ఓటర్ల వివరాలను మరో జాబితాగా రూపొందించి ప్రచురిస్తామని పేర్కొంటున్నారు. కానీ, వీరు భారతీయులనే విషయాన్ని నిరూపించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. దీనికోసం ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల పత్రాల్లో ఏదైనా ఒకదానిని సమర్పించాల్సి ఉంటుంది. ఆ పత్రాలు సరియైనవో కావో ఎన్నికల సంఘం అధికారులు విచారణ చేసి అప్పుడు వారి ఓటు హక్కును పునరుద్ధరిస్తారు. సరియైన డాక్యుమెంట్స్ సమర్పించకుంటే ఓటును తొలగించే అవకాశం ఉంటుంది. కాగా, మ్యాపింగ్ చేసుకోవడమే ఉత్తమమని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు.

సంపదకియం పేజీలో రచనలు పంపవలసిన వాట్సాప్ నంబర్ మెయిల్ ఐడి 9951512539
flashindia999@gmail.com

# మున్సిపాలిటీలో కార్మికుల విలవిల

**ఆలేరు,ఫ్లాష్ ఇండియా :** ఆలేరు మున్సిపాలిటీలో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిత్యం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల దుస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోంది. కార్మికుల సమస్యలు నిరంతరం పెరుగుతున్నా, మున్సిపల్ అధికారులకు మాత్రం వారి బాధలు కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీలో వాస్తవంగా క్షేత్రస్థాయి (ఫీల్డ్)లో పనిచేసే సిబ్బంది సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మిగిలిన కొద్దిమంది కార్మికుల భుజాలపైనే పట్టణ శుభ్రత మొత్తం మోపడం ఎంతవరకు సమంజసమని కార్మిక సంఘాల నాయకులు మున్సిపల్ అధికారులను గట్టిగా ప్రశ్నిస్తున్నారు.

**ఫీల్డ్‌లో 12 మంది మాత్రమే..**

ఆలేరు మున్సిపాలిటీలో మొత్తం 42 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో 22 మంది పురుషులు కాగా, మిగతా 20 మంది మహిళలు ఉన్నారు. అయితే 22 మంది పురుష కార్మికుల్లో ముగ్గురు వయోభారం కారణంగా పనులకు రావడం లేదు. మరో నలుగురు ఆటోలు, ట్రాక్టర్ల డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తుండగా, ఇంకో ముగ్గురు ఆఫీస్ పనులకే పరిమితమయ్యారు. దీంతో ఫీల్డ్‌లో పారిశుధ్య పనులకు అందుబాటులో ఉన్న పురుష కార్మికుల సంఖ్య కేవలం 12 మందికి చేరింది. ఆ 12 మందిలో కూడా అప్పుడప్పుడు ఇద్దరు అనారోగ్యంతో గైర్హాజరవుతుండడంతో మిగిలిన కొద్దిమందే కాలనీలు, వీధుల తుడవడం, చెత్త సేకరణ పనులన్నింటినీ చేయాల్సి వస్తోంది. ఇదే పరిస్థితి మహిళా కార్మికుల పైన తీవ్ర ప్రభావం చూపుతోంది.

**నియామకాల్లో జాప్యం..**

మున్సిపాలిటీలో ఇంత తీవ్రమైన సిబ్బంది కొరత వేధిస్తున్నా కార్మికుల పని భారాన్ని తగ్గించేందుకు అధికారులు ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం లేదు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో మున్సిపల్ అధికారులు తీవ్ర జాప్యం వహిస్తుండడం గమనార్హం. పట్టణం ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండాలని నిత్యం ఆదేశాలు జారీ చేసే అధికారులు, ఆ శుభ్రత కోసం రాత్రింబగళ్లు చెమటోడ్చే కార్మికుల ఆరోగ్యం, వారి పని పరిస్థితులను ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు, ప్రజా సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి.

**అధికారుల నిర్లక్ష్యం..**

ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండనక, వాననక, తీవ్రమైన దుర్వాసనల మధ్య పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులపై మున్సిపాలిటీ అధికారులకు కనీస మానవీయ దృష్టి లేకపోవడం దారుణమని కార్మిక వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఒకవైపు తీవ్రమైన సిబ్బంది కొరత, మరోవైపు మోయలేని పని భారం, దానికి తోడు ఆరోగ్య సమస్యలతో కార్మికులు నలిగిపోతున్నారు. వీరి కష్టాన్ని చూసి కూడా స్పందించని మున్సిపాలిటీ అధికారుల వైఖరిపై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి కొత్త కార్మికులను నియమించాలని డిమాండ్ చేస్తున్నారు.

# భార్య, పిల్లల్ని అందుకే చంపాడు..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** షాబాద్ ఆరు హత్యల కేసులో ప్రధాన నిందితుడైన రాజ్ కుమార్ విషయంలో కీలక అంశాలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా అతని భార్య, పిల్లల్ని చంపడం వెనుక ఉన్న కారణాలు తెలియవచ్చాయి. అతని సోదరి పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం.. రాజ్ కుమార్ భార్య సరిత (33) తనకంటే వయసులో ఆరేళ్లు పెద్దది. వీరిద్దరిదీ ప్రేమ వివాహం. అయితే.. రాజ్ కుమార్ ఇంటర్మీడియట్ చదివే సమయంలో తనకు ట్యూషన్ చెప్పిన టీచరే ఈ సరిత అని పోలీసుల తాజా విచారణలో తెలిసిందని సమాచారం. ఆమెను ప్రేమ పేరుతో వేధించిన రాజ్ కుమార్.. ఆమెకు ఇంట్లో చూసిన పెళ్లి సంబంధాలను చెడగొట్టి మరీ.. 2018లో పెళ్లి చేసుకున్నాడు.డ్రైవింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న అతను.. బెట్టింగులు, జూదం వంటి వ్యసనాలకు తీవ్రంగా అలవాటుపడి.. పెద్దమొత్తంలో అప్పు చేసి, ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అప్పులు కట్టలేకపోతున్నానని, తాను చనిపోతానని రాజ్ కుమార్ తల్లిదండ్రులకు మొరపెట్టుకోగా.. తమకు ఉన్న కొంత పొలాన్ని అమ్మేసి అప్పులు తీర్చారు. ఆ తర్వాతైనా అతనిలో మార్పు రాకపోగా.. మరింత జల్సాలకు, మద్యానికి బానిసయ్యాడు. తరచూ మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్యను వేధించేవాడని, దాదాపు రూ.2 కోట్లు అప్పులు చేశాడని రాజ్ కుమార్ సోదరి పోలీసులకు తెలిపింది. అతని వేధింపులు భరించలేక తనకు విడాకులు ఇవ్వాలని అడిగిందని, అందుకే ఆమెపై పగ పెంచుకుని ఇద్దరు పిల్లలతో సహా చంపేశాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

**3 ఫోన్లు.. 12 సిమ్ కార్డులు**

కాగా.. మూడురోజుల నుంచి రాజ్ కుమార్ ఆచూకీ కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. అతని ఆచూకీ తెలిపిన వారికి రూ.2 లక్షల రివార్డు కూడా ప్రకటించారు. తాజాగా అతను సూర్యాపేటలో ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందిందని తెలుస్తోంది. చేగూరు రైల్వేట్రాక్ పై సూసైడ్ అటెంప్ట్ చేసి.. తృటిలో తప్పించుకున్న రాజ్ కుమార్.. ఇప్పటికీ పోలీసులకు కనిపించలేదు. హత్యలకు ముందు అతనివద్ద మూడు మొబైళ్లు, 12 సిమ్ లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆరుగురి హత్యల అనంతరం వాటిని స్విచ్ఛాఫ్ చేశాడు. చేగూరు రైల్వే స్టేషన్ నుంచి అతను తప్పించుకునే వీలుందని అనుమానం ఉన్న అన్ని ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం హైదరాబాద్ - బెంగళూరు హైవేల్లోని హోటళ్లు, లాడ్జీలు, దాబాల్లో విస్తృత తనిఖీలు చేస్తున్నారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్ల సీసీటీవీ ఫుటేజ్ లను విస్తృతంగా పరిశీలిస్తున్నారు. రాజ్ కుమార్ తో మాట్లాడిన ప్రతిఒక్కరినీ పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

# పార్టీ పేరు మార్చుకున్న చరిత్ర మీకే దక్కింది

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మొదిరింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణలో రక్తదాహం, అధికార దాహం, ధన దాహం ఎవరికి ఉందో ఇక్కడి ప్రజలకు బాగా తెలుసంటూ కేటీఆర్‌కు గట్టి కౌంటర్ ఇచ్చారు. పదేళ్ల పాటు సాగిన బీఆర్ఎస్ అరాచకాలను చూసే ప్రజలు గత ఎన్నికల్లో వారిని ఇంటికి పంపించారని ఎంపీ చామల ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ అని ఎంపీ చామల స్పష్టం చేశారు. 'తెలంగాణలో బలిదానాలకు కారకులు ఎవరో నీ పక్కనే ఉన్న నీ బావ హరీష్ రావును అడుగు నిజాలు తెలుస్తాయి' అని కేటీఆర్‌కు సూచించారు. తెలంగాణ వస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, రాష్ట్రానికి వాచ్ మెన్‌గా ఉంటానని చెప్పిన కేసీఆర్.. ఇచ్చిన మాటను ఎందుకు తప్పారని నిలదీశారు.

**కేటీఆర్ అనే పేరు వెనుక అసలు కథ ఇదే..**

తెలంగాణ ఉద్యమంలో అసలు కేటీఆర్ ఎక్కడున్నారని చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఉద్యమకారుడైన కె.కె. మహేందర్ రెడ్డి పొట్టగొట్టి కేటీఆర్‌కు సిరిసిల్ల టికెట్ ఇచ్చారని ఆరోపించారు. గతంలో తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యే టికెట్ కోసం కేసీఆర్ తన కొడుకు అసలు పేరు 'అజయ్ రావును కాస్తా 'కేటీఆర్'గా మార్చారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి రాలేదనే కారణంతోనే కేసీఆర్ నాడు టీడీపీ నుంచి బయటకు వచ్చారని.. కేవలం కలెక్షన్లు, కమీషన్లు, ఎన్నికలతోనే టైమ్ పాస్ చేశారని విమర్శించారు. ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ను 'తెలంగాణ జాతిపిత' అన్న కేసీఆర్.. 2014లో సీఎం కాగానే నేనే జాతిపితను అంటూ డబ్బా కొట్టుకున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక తెలంగాణ నిరుద్యోగులను ముంచి, తన ఇంట్లోనే ఐదు, ఆరు ఉద్యోగాలు ఇచ్చుకున్నారని ధ్వజమెత్తారు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ఏమైందో తెలంగాణ ప్రజలందరికీ తెలుసన్నారు. పదేళ్లలో బ్యారేజీలు అంత మంచిగా కడితే ఇప్పుడు నీళ్లు ఎందుకు రావడం లేదని, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఏం చెప్పిందో కేటీఆర్కు తెలియదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క దక్షిణ తెలంగాణ ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదని ఆరోపించారు. కేసీఆర్ దోపిడీ వల్ల తెలంగాణ 'పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు' అయిందని.. ఈ 10 ఏళ్లలో రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం చేసిన దోపిడీని ప్రజలు గమనించే తెలంగాణ నడిబొడ్డున పార్టీ పేరును (టీఆర్ఎస్ నుండి బీఆర్ఎస్ గా మార్చుకున్నారని ఎద్దేవా చేశారు.

**బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే.. ఆ సీక్రెట్ అదే..**

తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఈటల రాజేందర్‌ను మల్కాజిగిరి ఎంపీగా గెలిపించింది



బీఆర్ఎస్సేనని వ్యాఖ్యానించారు. అందుకే కృతజ్ఞతగా ఈటల బీఆర్ఎస్‌కు పాజిటివ్‌గా మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఎలా వచ్చాయో ఇక్కడి ప్రజలకు అంతా తెలుసన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసును ప్రస్తావిస్తూ.. వాతాల్లో తేడా వచ్చేసరికి కవిత బయటకు వచ్చారు" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నాడు తెలంగాణ ఇచ్చినందుకు ఢిల్లీకి వెళ్లి సోనియా గాంధీ కాళ్లు మొక్కి వచ్చింది కేసీఆర్ కుటుంబం మొత్తం కాదా? అని గుర్తు చేశారు. ఇప్పటికైనా కేటీఆర్ బట్టకాల్చి మీదేసే రాజకీయం మానుకోవాలని, సీఎం రేవంత్ రెడ్డి చేసే ప్రతీ మంచి పనిని అడ్డుకుంటూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గట్టిగా హెచ్చరించారు.



# దొడ్డు ధాన్యం వేలానికి సర్కారు అనుమతి

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** రాష్ట్రంలో గడిచిన యాసంగి (2025-26 రబీ) సీజన్‌లో రైతుల నుంచి కొనుగోలు చేసిన దొడ్డు ధాన్యంలో 10.40 లక్షల మెట్రిక్ టన్నులను బహిరంగ మార్కెట్‌లో విక్రయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్టీఫెన్ రవీంద్ర తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. యాసంగిలో మొత్తం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇందులో 62 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం ఉండగా.. కేంద్ర ప్రభుత్వం 51.60 లక్షల మెట్రిక్ టన్నులకు మాత్రమే అనుమతినిచ్చింది. దీనిని మిల్లింగ్ చేసి 35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని.. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కు అప్పగించాల్సి ఉంటుంది. కేంద్రం కోటా కింద ఈ మేరకు కేటాయించగా.. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) అవసరాల కోసం 13 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కేంద్రానికి ఇవ్వాల్సిన కోటా పూర్తయిన తర్వాత 10.40 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం మిగులుతున్నట్లు అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు సర్కారు టెండర్ల పద్ధతిలో ఈ దొడ్డు ధాన్యం అమ్మకానికి ఆమోదం తెలిపింది.

# అయోధ్య నిధుల గోల్‌మాల్‌పై సీబీఐ విచారణ జరపాలి

**భద్రాచలం,ఫ్లాష్ ఇండియా :** కేంద్రంలో ధృతరాష్ట్ర పాలన సాగుతోందని బీసీ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు విమర్శించారు. రాముడు నడయాడిన భద్రాద్రి రామాలయం వద్ద అయోధ్య రామాలయం నిధులు గోల్ మాల్ పై సీబీఐ విచారణ చేపట్టాలని కోరుతూ మౌన దీక్ష చేశారు. అయోధ్య రామాలయం నిర్మాణానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు సమర్పించారని, అది ప్రజల డబ్బు అని అన్నారు. ప్రజలు సమర్పించిన బంగారం కరిగించి అయోధ్య ట్రస్ట్ అమ్ముకుందని ఘాటు విమర్శ చేశారు. తిరుపతిలో లడ్డు, నెయ్యి కుంభకోణం జరిగితేనే సీబీఐ విచారణకు ఆదేశించారని, అయోధ్యలో వందలాది కోట్ల రూపాయల కుంభకోణం జరిగితే ఎందుకు సీబీఐ విచారణ చేపట్టడం లేదని ప్రశ్నించారు. అయోధ్య ట్రస్ట్ బోర్డులో ఉన్నవారు అందరూ బీజేపీ, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ కు చెందినవారెనని.. వారిని కాపాడేందుకు యోగి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. ఈనెల 19న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద దీక్ష చేస్తున్నట్లు, దీక్షలో రాహుల్ గాంధీ పాల్గొంటారని ప్రకటించారు. అంతకు ముందు భద్రాచలం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పనితీరుపై సర్కార్ ఫోకస్!

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల పనితీరును ప్రక్షాళన చేసే దిశగా అడుగులు వేసింది. ఏజెన్సీలపై రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర ఆడిట్ నిర్వహించడంతో పాటు, క్రమబద్ధమైన పర్యవేక్షణ (సిస్టమేటిక్ మానిటరింగ్) కోసం ఉన్నత స్థాయి రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ ఆదివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

**సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో..**

ఈ నెల 7వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది. ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, స్వయం ప్రతిపత్తి సంస్థల్లో వేలాది మంది ఉద్యోగులు ఔట్‌సోర్సింగ్ ద్వారా విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే, ఏజెన్సీలు కార్మిక చట్టాలను (ఈపీఎఫ్, ఈఎస్ఐ, లేబర్ లైసెన్స్, కనీస వేతనాలు) పక్కాగా అమలు చేస్తున్నాయా? లేదా? అన్నదానిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఉద్యోగుల చట్టబద్ధమైన హక్కులను కాపాడటం, ఏజెన్సీల కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావాల్సిన అవసరం ఉందని గుర్తించిన ప్రభుత్వం.. ఆడిట్ కోసం ఈ కమిటీకి బాధ్యతలు అప్పగించింది.

**కమిటీ స్వరూపం ఇదే..**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ఉన్నత స్థాయి కమిటీకి చైర్మన్‌తో పాటు పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులను సభ్యులుగా నియమించింది.

చైర్మన్: అహ్మద్ నదీమ్ (జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ)

కన్వీనర్: గౌరవ్ ఉప్పల్ (ఫైనాన్స్, ప్లానింగ్ సెక్రటరీ)

సభ్యులు: డి. హరిచందన (కార్మిక, ఉపాధి శాఖ కార్యదర్శి), నాగేశ్వరరావు (ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరీ), ద్రాక్షమణి (డైరెక్టర్ ఆఫ్ స్టేట్ ఆడిట్). వీరితో పాటు జీఏడీ నుంచి మరొకరిని నామినేట్ చేసుకునే అవకాశం కల్పించారు.

**కమిటీ కీలక విధులు**

ఈ కమిటీ 45 రోజుల్లోగా విచారణ పూర్తి చేసి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించాల్సి ఉంటుంది. కమిటీ ప్రధానంగా ఈ కింది అంశాలపై విచారణ జరుపుతుంది. రాష్ట్రంలోని అన్ని ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలపై సమగ్ర ఆడిట్ నిర్వహించడం. ఈపీఎఫ్, ఈఎస్ఐ, ప్రొఫెషనల్ ట్యాక్స్, కనీస వేతనాల చట్టం, కాంట్రాక్ట్ లేబర్ చట్టాల అమలు తీరును పరిశీలించడం. ఉద్యోగులకు జీతాలు డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాల్లో సకాలంలో జమవుతున్నాయో లేదో నిర్ధారించడం. హాజరు, వేతన రిజిస్టర్లతో పాటు ఇతర చట్టబద్ధమైన రికార్డుల తనిఖీ. ఏజెన్సీల వాస్తవ కార్యకలాపాలను ధృవీకరించడం, ప్రభుత్వ శాఖలతో కుదుర్చుకున్న ఒప్పందాల అమలును పరిశీలించడం. ఉద్యోగుల సంక్షేమానికి విఘాతం కలిగించే లోపాలు, అక్రమాలను గుర్తించి.. పారదర్శకత పెంచేందుకు అవసరమైన సూచనలు ఇవ్వడం. భవిష్యత్తులో ఔట్‌సోర్సింగ్ నియామకాలకు మార్గదర్శకాలు రూపొందించడం, వేతనాలు, సేవా నిబంధనలను సమీక్షించడం.

**పారదర్శకత కోసం 'ఐఎఫ్ఎంఐఎస్'**

ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా కేంద్రీకృత పర్యవేక్షణ కోసం 'ఐఎఫ్ఎంఐఎస్' పోర్టల్‌లో ప్రత్యేక మాడ్యూల్ ఏర్పాటు చేసే సాధ్యసాధ్యాలను కమిటీ పరిశీలించనుంది. ఇందులో ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల వివరాలు, ఉద్యోగుల సంఖ్య, ఆధార్ ధృవీకరణ, ఈపీఎఫ్, ఈఎస్ఐ, జీతాలు చెల్లించిన విధానం, సమయపాలన తదితర పూర్తి వివరాలను పొందుపరచనున్నారు. కమిటీ చేపట్టే ఆడిటింగ్ ప్రక్రియకు పూర్తి సహకారం అందించాలని అన్ని ప్రభుత్వ శాఖలను ప్రభుత్వం ఆదేశించింది. విచారణకు అవసరమైన రికార్డులు, సమాచారాన్ని సకాలంలో అందించేందుకు వీలుగా ప్రతి ప్రభుత్వ శాఖ నుంచి ఒక నోడల్ అధికారిని నియమించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# ప్రత్యామ్నాయంపై ప్రభుత్వం ఫోకస్?

## సీఎంసీ భవన నిర్మాణంపై స్టేటస్ కో..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణాన్ని ఆపివేయాలని పేర్కొంటూ స్టే విధించింది. భూ నిర్మాణ స్థలంపై హైకోర్టు స్టేటస్ కో విధిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణ పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి.రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామంలోని సుమారు 5 ఎకరాల భూమిని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించింది. రూ.161 కోట్ల అంచనాతో సీఎంసీ భవన నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అయితే ఆ భూమిపై తమకే యాజమాన్య హక్కులున్నాయని జాగృతి ఫౌండేషన్స్, మహిపాల్ రెడ్డి, తదితరులు గత నెలలో హైకోర్టును ఆశ్రయించారు. మే 30, 2026న శేరిలింగంపల్లి తహసీల్దార్ జారీ చేసిన భూమి స్వాధీనం చర్యలను సవాల్ చేస్తూ ఐదు రిట్ పిటిషన్లు వేశారు. రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసేంతవరకూ భూమిపై యథాతథ స్థితి కొనసాగించాలని పేర్కొంటూ కోర్టు నాడు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను జులైకి వాయిదా వేసింది.తాజాగా దీనిపై విచారణ చేపట్టిన కోర్టు.. స్టేటస్ కో విధిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ భూమి వివాదం పరిష్కారమయ్యేంతవరకూ పనులు ముందుకు సాగే అవకాశం లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) నిర్మాణానికి ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే దీనిపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురు



**న్యూ ఢిల్లీ :** సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు లో విచారణ జరిగింది. పోలవరం ప్రాజెక్టు, కృష్ణా నీటి వినియోగం, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ అంశాలపై తెలంగాణ దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. అయితే ఈ విచారణలో తెలంగాణ ప్రభుత్వానికి న్యాయస్థానంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో మొత్తం 15 మంది ప్రతివాదులు ఉన్నారని, ఏపీ ప్రభుత్వం చేపడుతున్న పనులపై తక్షణమే స్టే (ఇంజెక్షన్ ఉత్తర్వులు) ఇవ్వడంతో పాటు నోటీసులు జారీ చేయాలని అభ్యర్థించారు.అయితే, తెలంగాణ దాఖలు చేసిన ప్రధాన పిటిషన్‌లో తీవ్ర సాంకేతిక లోపాలు ఉన్నాయని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం వేలెత్తి చూపింది. పిటిషన్‌లోని ఆ లోపాలను పూర్తిగా సరిదిద్దే వరకు ఎలాంటి క్షేత్రస్థాయి విచారణ చేపట్టడం కుదరదని స్పష్టం చేసింది. తొలుత ఆ లోపాలను సరిదిద్దిన తర్వాతే విచారణలో మిగతా అంశాలను పరిశీలిస్తామని కోర్టు తేల్చి చెప్పింది. పిటిషన్‌ను విచారణకు స్వీకరించకుండా, ప్రాథమిక లోపాలు ఉన్న స్థితిలో ఏపీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయడం కానీ, ఇంజెక్షన్ ఉత్తర్వులు ఇవ్వడం కానీ అస్సలు కుదరదని సుప్రీంకోర్టు స్పష్టం చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

## బ్రేన్ స్ట్రోక్ తో బాధపడుతున్న గొర్రె మల్లేష్ ను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి యువ నాయకుడు ఎండి ఆరిఫ్



**తలకొండ పల్లి ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం వెంకటాపురం గ్రామ బిజెపి కార్యకర్త గొర్రె మల్లేష్ గత కొన్ని రోజులుగా బ్రేన్ స్ట్రోక్ తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బిజెపి యువ నాయకుడు ఎండి ఆరీఫ్.. వెంకటాపుర్ లోని గొర్రె మల్లేష్ ఇంటికి వెళ్ళి గొర్రె మల్లేష్ ను పరామర్శించి. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర కిసాన్ సెల్ కార్యవర్గ సభ్యుడు శేఖర్ రెడ్డి. జర్నలిస్ట్ యాదగిరి. ఎండి కుద్బుధిన్. శివ పాల్గొన్నారు.

# ఆ దారి రైతుల అవస్తలు

**నాగారం,ఫ్లాష్ ఇండియా :** మండల పరిధిలోని వర్ధమానుకోట, నర్సింహుల గూడెం గ్రామ ప్రజలు, రైతులు రహదారి లేక తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నో ఏళ్లుగా మట్టి దారిపైనే వెళ్తూ అవస్థలు పడుతున్నారు. అభివృద్ధిని ఎప్పటికైనా చూడాలనుకుంటున్నారు. రోడ్డు వేయండి మహాప్రభో అంటూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు గ్రామస్థుల విజ్ఞప్తి చేస-్తున్నారు. ముఖ్యంగా వర్ధమానుకోట, నర్సింహుల గూడెం గ్రామాలకు చెందిన రైతుల వ్యవసాయ పొలాలకు వెళ్లాలంటే ఆ దారివెంటే వెళ్లాల్సి ఉంది. ప్రతి వర్షాకాలం మొదలైతే చాలు ఆదారి నరకప్రాయంగా మారుతోంది. అడుగడుగునా మోకాలు లోతు గుంతలు ఏర్పడటంతో రైతులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**శిలాఫలకాలకే పనులు పరిమితం..**

2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వర్ధమానుకోట నుండి జాజిరెడ్డి గూడెం (వయా)నర్సింహుల గూడెం వయా, కంచుగట్ల గూడెం, తుంగగూడెం వరకు ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద 227 లక్షలు వ్యయంతో 6.491 కి.మీటర్ల రోడ్డు మంజూరు అయినది. కాగా అప్పటి జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ శంకుస్థాపన చేసినా, పనులు శిలాఫలకానికే పరిమితమయ్యాయి. ఈ రోడ్డు నిర్మించడం ద్వారా హైదరాబాద్ కు వెళ్లే జాతీయ రహదారిని కలపడంతో నాగారం మండల వాసులకు హైదరాబాదుకు వెళ్లడానికి దగ్గర దారి అవుతుందని అందరూ భావించారు. కానీ ఇది ఆచరణకు నోచుకోలేదు. శంకుస్థాపన సమయంలో ఆనాటి పాలకులు ఇక్కడి భూముల ధరలకు రెక్కలు వస్తాయని చెప్పారు. దాంతో రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు. కానీ ఆ ఆశలన్నీ అడియాశలుగానే మిగిలిపోయాయి.

**దారి చూపైన దయ చూపండి..**

**వర్ధమానుకోట గ్రామానికి చెందిన రైతు కంబాల మల్లేష్ యాదవ్**

పండించిన పంటను తరలించాలంటే నరకం చూడాల్సి వస్తుంది. వ్యవసాయ క్షేత్రాలకు వెళ్ళాలంటే మోకాలు లోతు గుంతలతో ఉన్న ఆ దారి వెంట వెళ్ళాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాలస్సిందే. వడ్లను ట్రాక్టర్ స హాయంతో పొలం దగ్గర నుండి కొనుగోలు కేంద్రానికి తరలిస్తుండగా లోతైన గుంతలు ఉండడం వలన వడ్ల లోడుతో ఉన్న ట్రాక్టర్ పల్టీ కొట్టి వడ్లన్ని నేలపాలయ్యాయి. నేను 45 వేల రూపాయలు నష్టపోయాను. ఈ దారి ప్రాంత రైతుల మేలుకోసం వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టి రోడ్డు వేయాలని కోరారు.

**పనులు వెంటనే ప్రారంభిస్తాం.. డీఈఈ బాబురావు**

రైతులు, ఆ దారి ప్రజల సౌకర్యార్థం వర్ధ-మానుకోట నుండి జాజిరెడ్డిగూడెం వయా నర్సింహులగూడెం, కంచుగట్ల గూడెం, తుంగగూడెం వరకు ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద 227 లక్షలు వ్యయంతో 6.491 కి.మీటర్ల రోడ్డు మంజూరు అయిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి పూర్తి చేస్తామని "దిశ" తో పంచాయతీ రాజ్ డీఈఈ బాబురావు తెలిపారు.

# కిమ్స్ వైద్యుల మరో అరుదైన విజయం..



**సికింద్రాబాద్,ఫ్లాష్ ఇండియా :** మహారాష్ట్రలోని షోలాపూర్‌కు చెందిన 32 ఏళ్ల యువ వైద్యురాలి ప్రాణాలను కిమ్స్ ఆస్పత్రి వైద్యులు అత్యాధునిక ఎక్మో చికిత్సతో కాపాడారు. తీవ్రమైన ఇన్‌ఫ్లుయెంజా కారణంగా ఆమె శ్వాసకోశం తీవ్రంగా దెబ్బతిని అక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్ బారిన పడగా, సాధారణ వెంటిలేటర్ చికిత్సకు స్పందించకపోవడంతో ఎక్మో సాయంతో చికిత్స అందించారు. కిమ్స్ హాస్పిటల్స్ లీడ్ కన్సల్టెంట్ క్లినికల్ అండ్ ఇంటర్వె-న్షనల్ పల్మోనాలజిస్ట్ డా. విశాల్ కుమార్ చిటికేశి తెలిపిన వివరాల ప్రకారం, రోగి పరిస్థితి విషమంగా ఉండటంతో డా. వంశీ కృష్ణ నేతృత్వంలోని ఎక్మో బృందం ప్రత్యేకంగా షోలాపూర్‌కు వెళ్లి అక్కడే ఎక్మో చికిత్స ప్రారంభించింది. అనంతరం పూర్తి భద్రతా ఏర్పాట్ల మధ్య అర్ధరాత్రి రోడ్డు మార్గంలో సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో వారం రోజులపాటు ఎక్మో, వెంటిలేటర్ సాయంతో చికిత్స అందించగా, పల్మోనాలజీ, క్రిటికల్ కేర్, ఇన్‌ఫెక్షియస్ డిసీజెస్, రెస్పిరేటరీ థెరపీ, నర్సింగ్, ఫిజియోథెరపీ విభాగాల వైద్యులు సమన్వయంతో వైద్యం అందించారు. మొ-త్తం 25 రోజులపాటు కొనసాగిన చికిత్స అనంతరం ఆమె పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారు. తీవ్రమైన శ్వాసకోశ వైఫల్యంతో బాధపడుతూ వెంటిలేటర్ చికిత్సకు స్పందించని రోగులకు ఎక్మో ప్రాణరక్షక చికిత్సగా నిలుస్తుందని డా. విశాల్ తెలిపారు.



## ఎరువుల దుకాణంలో వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ

**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారి ఎం. ఋష్యేంద్రమణి సోమవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎరువుల విక్రయాల్లో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సాయి మహేశ్వర ఫర్టిలైజర్స్, సిద్ధి వినాయక ఫర్టిలైజర్స్ దుకాణాల నుంచి ఎరువుల నమూనాలను సేకరించి నాణ్యత పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించినట్లు వ్యవసాయాధికారి తెలిపారు. రైతులకు నాణ్యమైన ఎరువులు అందేలా నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని పేర్కొన్నారు. తనిఖీల సందర్భంగా ఎర-ువుల డీలర్లు తెడ్ల జవహర్ బాబు, భిక్షం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల సమస్యలపై త్వరలో సానుకూల నిర్ణయం



**కొత్తగూడెం,ఫ్లాష్ ఇండియా :** సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న సుమారు 2,200 మంది అధికారుల సమస్యల పరిష్కారంపై వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి యా-జమాన్యాన్ని ఆదేశించారు. కోల్ ఇండియా సంస్థల తరహాలో అధికారుల వేతన సవరణ, పర్‌ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ (పీఆర్పీ) అమలుకు సంబంధించిన అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని నిర్ణయం తీసుకోవాలని సూచించారు. సింగరేణి అధికార సంఘం నాయకులు ఇటీవల భట్టి విక్రమార్కను కలిసి తమ సమస్యలను వివరించడంతో, సోమవారం సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి, డైరెక్టర్ (పర్సనల్ ఫైనాన్స్) గౌతమ్ పోట్రుతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి రాష్ట్ర అభివృద్ధికి కీలక సంస్థ అని పేర్కొన్న భట్టి విక్రమార్క, అధికారులు, కార్మికులు సంస్థ పురోగతికి విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు.

**బహుముఖ రంగాల్లో విస్తరించి...**

అధికారుల్లో అసంతృప్తి నెలకొనకుండా వారి సమస్యలను సంఘం నాయకులతో చర్చించి పరిష్కరించాలని యా-జమాన్యాన్ని ఆదేశించారు. రానున్న రెండు నుంచి మూడు నెలల్లో అధికారుల ప్రధాన డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రపంచీకరణ నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి, విక్రయాల్లో సింగరేణి పోటీతత్వాన్ని పెంచాల్సిన అవసరం ఉందని, సంస్థను బహుముఖ రంగాల్లో విస్తరించి అంతర్జాతీయ స్థాయి సంస్థగా తీర్చిదిద్దడంలో అధికారులు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ఇదిలా ఉండగా, తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ మైనింగ్ లీజు సాధనలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు సింగరేణి అధికార సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు కృతజ్ఞతలు తెలిపారు. అధికారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చూపుతున్న సానుకూల వైఖరిని స్వాగతిస్తూ, సంస్థ అభివృద్ధికి తమ పూర్తి సహకారం కొనసాగుతుందని పేర్కొన్నారు.

# రైతులకు సకాలంలో సాగునీరు అందించడం మా లక్ష్యం

## ఇరిగేషన్ పనులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** మిర్యాలగూడ నియోజకవర్గ రైతులకు సాగునీరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి. నియోజకవర్గంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉ న్న ఇరిగేషన్ పనుల పురోగతి, వివిధ ప్రా-జెక్టుల స్థితిగతులు, పెండింగ్‌లో ఉన్న పనులు, అలాగే రైతుల అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన నూతన సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని అన్ని చెరువులు పూర్తి స్థాయిలో పెంచాలి అని అదేశించారు. తద్వారా భవిషత్తులో రైతులకి బావులలో,బోర్లలో నీటి శాతం తగ్గకుండా ఉంటుంది అని సూచించారు. ఈ సందర్భంగా ప్రతి పనిని నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో చేపట్టాల్సిన కొత్త ఇరిగేషన్ ప్రతిపాదనలపై కూడా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో కలిసి మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో 11 కోట్లతో నిర్వహిస్తున్న ఎన్ఎస్పి లెఫ్ట్ కెనాల్ మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని స్వ-యంగా తనిఖీ చేసి, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. సాగు సీజ-న్‌ను దృష్టిలో ఉంచుకుని కాలువ మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేసి, రైతులకు సకాలంలో సాగునీరు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వ్యవసాయాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి రైతుకు సాగునీటి సౌకర్యం మెరుగుపడేలా నిరంతరం అధికారులతో సమన్వయం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఎస్.సి మల్లికార్జున రావు, ఈఇ గోపినాథ్, ఈ ఈ మనోహర్, డిఈ లు జెఈ లు, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య మాదిరాజు రంగారావు సాహిత్యం మానవ జీవన విలువలతో సుసంపన్నం







**ఎల్ బి నగర్,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** విశ్వనాథ సాహిత్య పీఠం, హైదరాబాద్, ఆచార్య మాదిరాజు రంగారావు రసధుని సాహితీ పరిషత్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య మాదిరాజు రంగారావు ప్రథమ వర్ధంతి సందర్భంగా గ్రీన్ పార్క్ హోటల్ లో ఆయన రచించిన 'స్వేచ్ఛా కవిత్వం' (11 సంపుటాలు), 'సాహిత్యం విమర్శ' (2 సంపుటాలు), 'సాహితీ వైజయంతి' గ్రంథాలను శనివారం జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి మాట్లాడుతూ, మాదిరాజు రంగారావు కవిత్వంలో జీవితానికి అన్వయించుకోవాల్సిన ఎన్నో విలువలు ఉన్నాయని అన్నారు. సాహిత్యం సామాజిక మార్పుకు సాధనంగా నిలవాలని, సమాజంలో జరుగుతున్న దారుణాలపై సాహితీవేత్తలు స్పందించి సమాజాన్ని మంచి మార్గంలో నడిపించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మాదిరాజు రంగారావు రచనలు మానవీయ విలువలకు ప్రతీకగా నిలుస్తాయని కొనియాడారు. విశ్వనాథ సాహిత్య పీఠం అధ్యక్షులు డా. వెల్చాల కొండల్ రావు ప్రారంభోపన్యాసంలో మాదిరాజు రంగారావు స్వేచ్ఛా కవిత్వమంతా మానవతా దృక్పథంతో నిండి ఉందన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య అనుమాండ్ల భూమ-య్య 'తెలంగాణ స్వరం' కవితా సంపుటి ద్వారా ఆయన కవితా హృదయం, తెలంగాణ ఆత్మ ఆవిష్కృతమైందని పేర్కొన్నారు. ప్రధానోపన్యాసకులు ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య మాట్లాడుతూ, కాల్పనిక కవిత్వం తర్వాత అభ్యుదయ కవిత్వ ఉ ద్యమాల నడుమ స్వేచ్ఛా కవిత్వానికి ప్రత్యేక దిశను చూపిన కవి మాదిరాజు రంగారావు అని అన్నారు. సాంస్కృతిక చైతన్యం, జాతీయ దర్శనం, ప్రకృతి, సామాన్య జీవితం వంటి అంశాలను ఆయన కవిత్వంలో సజీవంగా ప్రతిబింబించారని చెప్పారు. జస్టిస్ మంగరి రాజేందర్ మాట్లాడుతూ, మాదిరాజు రంగారావు నిరాడంబర వ్యక్తిత్వం కలిగిన మహోన్నత సాహితీవేత్త అని, గొప్ప రచనలు చేసినా ప్రచారానికి దూరంగా ఉన్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షులు విజయ్ బాబు మాట్లాడుతూ, 170కి పైగా గ్రంథాలతో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మహోన్నత పండితుడు మాదిరాజు రంగారావు అని అన్నారు. ప్రాచీనత, ఆధునికతల సమన్వయం ఆయన రచనల్లో ప్రతిఫలిస్తుందని పేర్కొన్నారు. సభను తెలుగు అకాడమీ మాజీ సంచాలకులు ఆచార్య కె. యాదగిరి కన్వీనర్‌గా నిర్వహించారు. ఆచార్య మాదిరాజు రంగారావు సాహిత్య వారసత్వాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఆయన కుమారుడు సంతోష్, కుమార్తెలు హరిత, చరిత కలిసి ఆచార్య మాదిరాజు రంగారావు రసధుని సాహితీ పరిషత్ ట్రస్ట్ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ట్రస్ట్ ద్వారా ప్రతిభావంతులైన కవులు, సాహితీవేత్తలను గౌరవించడంతో పాటు స్వేచ్ఛా కవిత్వాన్ని భావితరాలకు చేరవేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని చెప్పారు. ఈ సాహిత్య యజ్ఞంలో రంగారావు కుటుంబ సభ్యులు భాగసా-్వములు కావడం అభినందనీయమని, ఆయన సాహిత్య సంపదను గ్రంథరూపంలో అందుబాటులోకి తీసుకురావడంలో వారితో పాటు, డా. వెల్చాల కొండల్ రావు విశేష కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు, కవులు ఆచార్య రామా చంద్రమౌళి, డా. ఎల్ ఎస్ ఆర్ ప్రసాద్, డా. నాళేశ్వరం శంకరం, లయన్ తమ్మెర లక్ష్మీ నరసింహారావు, డా. ఏల్చూరి మురళీధర్ రావు, శ్రీ శంకర నారాయణతో పాటు రచయి-ంతలు, అధ్యాపకులు, పరిశోధకులు, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాదిరాజు రంగారావు సాహిత్య సంపద భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని వక్తలు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.

# బయటపడిన మావోయిస్టుల భారీ డంప్..



**భద్రాచలం,ఫ్లాష్ ఇండియా :** దంతెవాడ జిల్లాలో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులు ఇచ్చిన సమాచారం మేరకు జవాన్లు బర్సూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తోడ్మా గ్రామం దట్టమైన అడవుల్లో సోదాలు నిర్వహించారు. ఈ సెర్చ్ ఆపరేషన్‌లో భారీ డంప్ లభ్యం అయ్యింది. నగదు, బంగారం, ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. డంప్‌లో 116 గ్రాముల బంగారు బిస్కెట్లు ఉన్నాయి. వీటి ధర రూ.16 లక్షలు ఉంటుందని, రూ.2 లక్షలు నగదు, ఇది కాకుండా ఒక ఇన్సాస్ రైఫిల్, నాలుగు ఏకే -47 రైఫిల్స్, ఐదు 12 బోర్ గన్లు, మూడు BGL లాంచర్లు, ఆరు టిఫిన్ బాంబులు, 122 బాణం బాంబులు, నాలుగు పైపు బాంబులు, కంట్రీ గ్రెనేడ్, మోర్టార్, జెలటిన్, డిటోనేటర్లు, రివాల్వర్లు, ఎయిర్ గన్లు, లోడ్ చేసిన తుపాకులు లభించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

# వింబుల్డన్ మెన్స్ సింగిల్స్ విజేత సిన్నర్



టెన్నిస్ ప్రపంచంలో సరికొత్త సంచలనాలు సృష్టిస్తున్న ఇటలీ స్టార్ ప్లేయర్ జనిక్ సిన్నర్ తన అద్భుత ఫామ్‌ను కొనసాగిస్తూ 2026 వింబుల్డన్ మెన్స్ సింగిల్స్ విజేతగా నిలిచాడు. ప్రతిష్టాత్మక లండన్ సెంటర్ కోర్టులో జరిగిన హోరాహోరీ ఫైనల్ పోర-ంలో సిన్నర్ జర్మనీ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరోవ్‌ను 6-7, 7-6, 6-3, 6-4 తేడాతో ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. మ్యాచ్ ఆరంభంలో మొదటి సెట్‌ను టైబ్రేకర్ ద్వారా జ్వెరెవ్‌కు చేజార్చుకున్నప్పటికీ, సిన్నర్ పట్టుదలతో పోరాడి రెండో సెట్ టైబ్రేకర్ గెలిచి మ్యాచ్‌లోకి పుంజుకున్నాడు. ఆ తర్వాతి రెండు సెట్లలో తన మార్క్ షాట్లతో పూర్తి ఆధిపత్యం చలాయించి విజేతగా నిలిచాడు. ఈ విజయంతో యానిక్ సిన్నర్ వింబుల్డన్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా గతేడాది తన టైటిల్‌ను విజయవంతంగా కాపాడుకున్నట్లయింది. సిన్నర్ కెరీర్‌లో ఇది రెండో వింబుల్డన్ ట్రోఫీ కాగా, మొత్తం మీద అతని ఖాతాలో చేరిన 5వ గ్రాండ్ స్లామ్ టైటిల్ కావడం విశేషం. ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న సిన్నర్, ఈ గెలుపుతో గ్రాస్ కోర్టుపై తనకున్న పట్టును మరోసారి నిరూపించుకున్నాడు. మరోవైపు రన్నరప్‌గా నిలిచిన జ్వెరెవ్ గట్టి పోటీ ఇచ్చినప్పటికీ, కీలక సమయాల్లో సిన్నర్ ప్రదర్శించిన మానసిక దృఢత్వం ముందు నిలవలేకపోయాడు. టెన్నిస్ అభిమానులను ఎంతగానో అలరించిన ఈ ఫైనల్ మ్యాచ్, సిన్నర్ కెరీర్‌లో మరో అద్భుత మైలురాయిగా నిలిచిపోతుంది.

# చరిత్రకు అడుగు దూరంలో టీమిండియా మహిళలు..!

భారత మహిళల క్రికెట్ జట్టు చారిత్రాత్మక విజయానికి అడుగు దూరంలో నిలిచింది. లండన్‌లోని ప్రతిష్ఠాత్మక లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా జరుగుతున్న ఏకైక టెస్టులో ఇంగ్లండ్‌పై భారత్ పూర్తి ఆధిపత్యం చెలాయిస్తోంది. నాలుగో రోజు ఆటకు ముందు ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 40 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసింది. విజయానికి ఇంకా 327 పరుగులు అవసరం కాగా.. చేతిలో కేవలం 4 వికెట్లు మాత్రమే ఉన్నాయి. దీంతో భారత్‌కు చారిత్రాత్మక టెస్టు విజయం అందుకునేందుకు మరో నాలుగు వికెట్లు చాలు. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 285 పరుగులు చేయగా.. ఇంగ్లండ్‌ను 170 పరుగులకే ఆలౌట్ చేసి 115 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 86.3 ఓవర్లలో 7 వికెట్లకు 341 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. దీంతో ఇంగ్లండ్ లక్ష్యం 457 పరుగులుకు చేరింది. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో యస్తికా భాటియా 113 పరుగులతో అద్భుత శతకం సాధించింది. ఇది ఆమె తొలి అంతర్జాతీయ సెంచరీ. అంతేకాదు.. లార్డ్స్ మైదానంలో టెస్టు సెంచరీ చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా యస్తికా చరిత్ర సృష్టించింది. స్మృతి మంధాన 70 పరుగులు, రిచా ఘోష్ అజేయంగా 50 పరుగులు చేసి జట్టు స్కో-రును పరుగులు పెట్టించారు. 457 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌కు భారత బౌలర్లు ఆరంభం నుంచే ఇంగ్లండ్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసిన క్రాంతి గౌడ్ మరోసారి తన సత్తా చాటింది. చివరి టెస్టు ఆడుతున్న టామీ బీమాంట్‌ను డకౌట్‌గా పెవిలియన్ పంపింది. ఆపై హీథర్ నైట్ వికెట్ కూడా క్రాంతి ఖాతాలో చేరింది. మరోవైపు సాయలి సాత్ఘరే అద్భుత బౌలింగ్‌తో మాయా బౌచియర్, అలీస్ క్యాప్సీలను



అవుట్ చేసింది. స్పిన్నర్ స్నేహ్ రాణా కీలక సమయంలో నాట్ స్కివర్-బ్రంట్, మాడీ విలియర్స్ వికెట్లు తీసి ఇంగ్లండ్‌ను మరింత ఒత్తిడిలోకి నెట్టింది. ఇంగ్లండ్ తరఫున వికెట్ కీపర్ బ్యాటర్ ఏమీ జోన్స్ మాత్రమే భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంది. ఆమె 72 బంతుల్లో 52 పరుగులతో అజేయంగా నిలిచింది. మాడీ విలియర్స్ (26)తో కలిసి ఆరో వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టును ఆదుకునే ప్రయత్నం చేసింది. అయితే స్నేహ్ రాణా బౌలింగ్‌లో రిచా ఘోష్ అద్భుత క్యాచ్ పట్టడంతో ఆ భాగస్వామ్యం ముగిసింది. మూడు రోజుల ఆట ముగిసే సమ-యానికి ఇంగ్లండ్ 130/6 స్కోరుతో నిలిచింది. విజయానికి ఇంకా 327 పరుగులు అవసరం కాగా.. భారత్‌కు కేవలం నాలుగు వికెట్లు మాత్రమే కావాలి. నాలుగో రోజు భారత బౌలర్లు ఇదే జోరు కొనసాగిస్తే, లార్డ్స్‌లో భారత మహిళల జట్టు చారిత్రాత్మక టెస్టు విజయాన్ని నమోదు చేసే అవకాశం ఉంది.

# స్టాఫ్‌లో భారీ ప్రక్షాళన!



ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలో వరుస పరాజయాలతో భారత్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు అతని సహాయక సిబ్బందిపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. గత నెలలో ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 0-2తో కోల్పోయిన భారత్.. తాజాగా ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 0-4తో చిత్తుగా ఓడిపోయింది. ఈ వరుస వైఫల్యాల నేపథ్యంలో జట్టు మేనేజ్‌మెంట్‌పై విమర్శలు వస్తున్నాయి. మంగళవారం (జులై 14) నుంచి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు ముందు టీమిండియా కోచింగ్ స్టాఫ్ భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది.

**టెన్ డస్కాటే దాదాపుగా అవుట్:**

గౌతమ్ గంభీర్‌కు అత్యంత సన్నిహితులైన అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే, బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తమ భవిష్యత్తుపై పునరాలోచన చేస్తున్నట్లు ఓ జాతీయ మీడియా తమ కథనంలో పేర్కొంది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ముగిసిన తర్వాత వీరి కాంట్రాక్టులు ముగియనున్న నేపథ్యంలో బీసీసీఐ ఇప్పటికే వారితో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఏడాది పొడవునా భారత జట్టుతో కలిసి నిరంతరం పర్యటించడం తనకు ఇబ్బందిగా మారిందని టెన్ డస్కాటే బీసీసీఐకి తెలిపినట్లు తెలుస్తోంది. అంతేకాదు ఇప్పటికే అతడు ఓ ఐపీఎల్ ఫ్రాంచైజీతో కూడా చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఐపీఎల్ ఫ్రాంచైజీతో టెన్ డస్కాటే ఒప్పందం కుదుర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**భారత జట్టులోకి లక్ష్మీపతి బాలాజీ:**

బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ మాత్రం ఇంకా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. బీసీసీఐ మాత్రం ఈ ఇద్దరినీ కొనసాగించే మార్గాలపై చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఒకవేళ టెన్ డస్కాటే, మోర్కెల్ టీమిండియా కోచింగ్ స్టాఫ్‌లో కొనసాగకపోతే.. ఇటీవల బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా నియమితుడైన లక్ష్మీపతి బాలాజీని భారత జట్టుతో శ్రీలంక పర్యటనకు పంపే అవకాశాలు ఉన్నాయని సదరు నివేదిక పేర్కొంది. బాలాజీకి చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించిన విషయం తెలిసిందే. టీమిండియా, చెన్నైకి ఆడుతూ ఎన్నో విజయాలు అందించాడు.

**దిలీప్ భవిష్యత్తుపై అనిశ్చితి:**

ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ భవిష్యత్తుపైనా అనిశ్చితి నెలకొంది. ఇటీవలి కాలంలో భారత జట్టు ఫీల్డింగ్ ప్రమాణాలు గణనీయంగా పడిపోవడంపై బీసీసీఐ అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. గత ఏడాది అభిషేక్ నాయర్‌తో పాటు టీ దిలీప్‌ను కూడా తప్పించాలని భావించినప్పటికీ.. చివరి క్షణంలో దిలీప్‌కు మరో అవకాశం వచ్చింది. అయితే ప్రస్తుతం ఫీల్డింగ్‌లో ఆశించిన మెరుగుదల కనిపించకపోవడంతో.. ఈసారి ఆయనపై కూడా వేటు పడే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ అనంతరం టీమిండియా కోచింగ్ స్టాఫ్‌లో మార్పులపై స్పష్టత వచ్చే అవకాశముంది.

# భారత టీ20 జట్టులోకి రవి బిష్ణోయ్ రీ-ఎంట్రీ



యువ లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ టీమిండియా లోకి రీ-ఎంట్రీ ఇవ్వడంపై అధికారికంగా ఫిక్స్ అయింది. జింబాబ్వేతో జరగబోయే రాబోయే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం ఆయనను భారత జట్టులోకి ఎంపిక చేశారు. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్ సందర్భంగా సీనియర్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి గ్రేడ్-2 హ్యామ్‌స్ట్రింగ్ గాయానికి గురై జట్టుకు దూరమ్యారు. దీంతో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, సెలక్షన్ కమిటీ చర్చించి, వరుణ్ చక్రవర్తి స్థానంలో రవి బిష్ణోయ్‌ను రీప్లేస్‌మెంట్‌గా జట్టులోకి తీసుకున్నారు. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో (ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో) బిష్ణోయ్ 4 ఓవర్లలో 60 పరుగులు ఇచ్చి భారీగా పరుగులు సమర్పించుకున్న విషయం తెలిసిందే. అయినప్పటికీ, వరుణ్ చక్రవర్తి గాయపడటంతో బిష్ణోయ్‌కు సెలెక్టర్లు మరో లైఫ్‌లైన్ ఇచ్చారు. జూలై 23 నుంచి ప్రారంభం కానున్న ఈ జింబాబ్వే పర్యటనకు వీవీఎస్ లక్ష్మణ్ తాత్కాలిక కోచ్‌గా వ్యవహరించనున్నారు. మరోవైపు గాయపడిన పేసర్ హర్షిత్ రాణా స్థానంలో ఇంగ్లాండ్ వన్డే సిరీస్ కోసం యువ పేసర్ ప్రిన్స్ యాదవ్‌ను ఎంపిక చేశారు.

# బిజినెస్




# 79 డాలర్లకు చేరిన బ్రెంట్ క్రూడ్!

ఇరాన్ - అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మళ్లీ ఒక్కసారిగా ఊపందుకున్నాయి. పశ్చిమాసియా లో యుద్ధ వాతావరణానికి దారి తీయడమే దీనికి ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. గత రాత్రి ఇరాన్‌లోని సైనిక స్థావరాలు, క్షిపణి కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా సెంట్‌కామ్ దళాలు భారీ ఎయిర్ స్ట్రైక్స్ (వైమానిక దాడులు) నిర్వహించడంతో అంతర్జాతీయ మార్కెట్లో చమురు సరఫరా పై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఫలితంగా అంతర్జాతీయ బెంచ్‌మార్క్ అయిన బ్రెంట్ క్రూడాయిల్ ధర ఇవాళ ఒక్కరోజే దాదాపు 3.5% నుంచి 4.30% మేర పెరిగి 79 డాలర్ల మార్కుకు ఎగబాకింది.

**హోర్ముజ్ జలసంధిలో నిలిచిపోయిన నౌకల రవాణా**

ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి పరిధిలో ఇరాన్ దాడులకు దిగడం, వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడంతో ఆ మార్గంలో నౌకల రాకపోకలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గతంలో రోజుకు 130 కి పైగా నౌకలు ప్రయాణించే ఈ మార్గంలో భద్రతా కారణాల దృష్ట్యా ప్రస్తుతం నౌకల సంఖ్య భారీగా పడిపోయింది. అమెరికా ఇరాన్‌పై ఆంక్షలను పునరుద్ధరించడం, చమురు ఎగుమతి అనుమతులను రద్దు చేయడం, మార్కెట్‌ను మరింత ఒత్తిడిలోకి నెట్టింది. రానున్న రోజుల్లో ఈ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే క్రూడాయిల్ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయంగా ధరలు పెరగడం వల్ల మన దేశంలో కూడా పెట్రోల్, డీజిల్ ధరలు ఇప్పట్లో తగ్గే అవకాశం కనిపించడం లేదు.


# ఊరటనిచ్చిన బంగారం ధర..



గతవారం రూ.2400 మేర తగ్గిన బంగారం ధర.. ఈ వారం ఆరంభమే కొనుగోలుదారులకు స్వల్ప ఊరటనిచ్చేలా తగ్గింది. సోమవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1420 మేర తగ్గి.. రూ.1,42,910కి దిగివచ్చింది. అలాగే నగల తయారీకి వాడే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1300 మేర తగ్గి రూ.1,31,000కు చేరింది. అయితే ఈ ధరలకు మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ కచ్చితంగా అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. బంగారం ధర తగ్గినా.. వెండి ధరలో ఎలాంటి మార్పు లేదు. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,40,000 గా కొనసాగుతోంది. ప్రాంతాన్ని బట్టి ఈ ధరల్లో మార్పులు ఉంటాయి. కొనుగోలుదారులకు దీనిని గమనించాలి.

# 300 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్

పశ్చిమాసియాలో మళ్లీ మొదలైన ఉద్రిక్తతలు మదుపర్లకు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇరాన్-అమెరికా యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరిగాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర ఏకంగా 4 శాతం పెరిగి 79 డాలర్లకు చేరుకుంది. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కదలాడుతున్నాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 95.74గా ఉంది. గత సెషన్ ముగింపు (77,569)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 500 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కొద్దిగా పుంజుకుంది. ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 345 పాయింట్ల నష్టంతో 77,224 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ప్రస్తుతం 98 పాయింట్ల నష్టంతో 24,108 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో కల్యాణ్ జువెల్లర్స్, ఎల్ అండ్ టీ ఫైనాన్స్, టీసీఎస్, యూనియన్ బ్యాంక్, భెల్ మొదలైన షేర్లు




లాభాల్లో ఉన్నాయి. ఐసీఐసీఐ లాంబార్డ్, ఎంజెల్ వన్, భారత్ డైనమిక్స్, హెచ్‌డీఎఫ్‌సీ ఏఎమ్‌సీ, అవెన్యూ సూపర్ మార్కెట్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 190 పాయింట్ల నష్టంతో ఉంది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 208 పాయింట్ల నష్టంతో ఉంది.



# ఐఫోన్ 17 ధర ఆకాశానికి..

యాపిల్ సంస్థ ఏటా కొత్త మోడల్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చినప్పుడు, దానికి ముందున్న పాత మోడళ్ల ధరలు తగ్గడం, వాటికి డిమాండ్ పెరగడం అనేది మొబైల్ మార్కెట్లో మనం ఎప్పుడూ చూసే సర్వసాధారణమైన విషయమే. కొత్త మోడల్ లాంచ్ సమయంలో దాని భారీ ధరను భరించలేని సగటు వినియోగదారులు, ధరలు తగ్గిన పాత మోడళ్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తూ ఉంటారు. కానీ, ప్రస్తుత పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. రాబోయే కొత్త మోడల్ మార్కెట్లోకి రావడానికి ఇంకా కొన్ని వారాల సమయం ఉందనగానే, ఐఫోన్ 17 మోడళ్లకు మార్కెట్లో ఒక్కసారిగా ఊహించని డిమాండ్ ఏర్పడింది. ప్రస్తుతం ఆన్‌లైన్ ఈ-కామర్స్ సైట్లతో పాటు ఆఫ్‌లైన్ రీటైల్ స్టోర్లలోనూ ఐఫోన్ 17 మోడళ్లు దొరకడం అత్యంత గగనంగా మారింది. కొత్త సిరీస్ రాకముందే పాత మోడల్ కోసం వినియోగదారులు ఇలా ఎగబడటానికి భవిష్యత్తులో రానున్న భారీ ధరల పెంపు భయాలే ప్రధాన కారణమని టెక్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. యాపిల్ కంపెనీ సీఈఓ టిమ్‌కుక్ ఇటీవల చేసిన ఒక ప్రకటనే ఈ అనూహ్య డిమాండ్‌కు కారణం. అంతర్జాతీయ మార్కెట్లో మెమొరీ చిప్‌ల ధరలు విపరీతంగా పెరగడం వల్ల, రానున్న రోజుల్లో యాపిల్ ఉత్పత్తుల ధరలను పెంచడం తప్ప వేరే మార్గం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రకటన వచ్చిన వెంటనే యాపిల్ సంస్థ తన ఐప్యాడ్స్, మ్యాక్స్, మ్యాక్‌బుక్స్ వంటి ఇతర గ్యాడ్జెట్ల ధరలను అమాంతం పెంచేసింది. అయితే, ఆ సమయంలో ఐఫోన్‌ల ధరలను మాత్రం ప్రస్తుతానికి యథాతథంగా ఉంచింది. దీంతో రానున్న రోజుల్లో ఐఫోన్ 17 సిరీస్ ధరలు కూడా ఎక్కడ భారీగా పెరిగిపోతాయోననే భయంతో వినియోగదారులు అప్రమత్తమయ్యారు. ధరలు పెరగకముందే ఫోన్‌ను సొంతం చేసుకోవాలనే ఆరాటంతో ఐఫోన్ 17 మోడళ్ల కొనుగోలుకు భారీగా ఆర్డర్లు పెడుతున్నారు. ఫలితంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రముఖ ఇ-కామర్స్ వేదికలతో పాటు నగరాల్లోని ప్రధాన ఆఫ్‌లైన్ స్టోర్లలోనూ ఐఫోన్ 17 స్టాక్ అయిపోయి, 'ఔటాఫ్ స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయి.







## నిరీక్షణకు తెర..

విజయ్ సేతుపతి, శృతి హాసన్, నరైన్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ 'ట్రైన్'. దర్శకుడు మిస్కిన్ దర్శకత్వంలో రాబోతుండగా.. 2023లో ప్రారంభమై గతేడాదే షూటింగ్ పూర్తి చేసుకుంది. పలు వాయిదాల తర్వాత ఎట్టకేలకు విడుదలకు సిద్ధమవుతోంది. ఈ విషయంపై హింట్ ఇస్తూ.. మూవీ మేకర్స్ తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. కదులుతున్న రైలులో సాయుధ బలగాలతో విజయ్ సేతుపతి ఒంటరిగా పోరాడుతున్న సీన్స్ చూస్తుంటే.. ఇది ఒక ఉత్కంఠభరితమైన బంధీల విముక్తి కథాంశంతో వస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ టీజర్‌లో శృతి హాసన్ చేతిలో తుపాకీ పట్టుకుని కనిపించడం, మరో సీన్లో ఒక మహిళ విజయ్ సేతుపతికి గన్ పాయింట్ పెట్టడం చూస్తుంటే.. సినిమాలో శృతి హాసన్ విలన్ పాత్రలో నటిస్తోందా అనే ఆసక్తి నెటిజన్లలో పెరిగింది. దర్శకుడు మిస్సిన్ స్వయంగా ఈ చిత్రానికి సంగీతం అందించడం విశేషం. కలైపులి ఎస్. థాను నిర్మించిన ఈ చిత్రంలో నాజర్, కేఎస్ రవికుమార్, సంపత్ రాజ్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

## 'లెనిన్' కు క్రూషియల్ టెస్ట్..




అక్కినేని అఖిల్, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన లేటెస్ట్ యాక్షన్ డ్రామా 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కించిన ఈ చిత్రం ఈ నెల 10న థియేటర్లలోకి వచ్చింది. రిలీజ్ రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూదూసుకెళ్తూ గత కొన్ని రోజులుగా బాక్సాఫీస్ వద్ద సాలిడ్ హౌస్‌ఫుల్ బోర్డులతో ఈ సినిమా కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ముఖ్యంగా వీకెండ్ శని, ఆదివారాలు హాలిడేస్ అడ్వాంటేజ్‌ను ఈ చిత్రం వందకు వంద శాతం వాడుకుని థియేటర్లలో దుమ్ము లేపేసింది. అఖిల్ మాస్ మేకోవర్, భాగ్యశ్రీ గ్లామర్, మరియు మురళీ కిషోర్ స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను థియేటర్లకు భారీగా రప్పించాయి. వీకెండ్ వరకు వసూళ్ల పరంగా ఎలాంటి ఢోకా లేకుండా సాగిన 'లెనిన్' ప్రయాణం, ఈ రోజు సోమవారం చాలా కీలకం. ఏ సినిమాకైనా మొదటి వీకెండ్ తర్వాత వచ్చే సోమవారం అనేది అత్యంత కీలకం. ఈ వర్కింగ్ డే నుంచి సినిమాకు అసలైన అగ్నిపరీక్ష మొదలవుతుంది. సాధారణంగా వీకెండ్ సెలవులు ముగిసి సోమవారం వర్కింగ్ డే కావడంతో థియేటర్లలో సాధారణ ప్రేక్షకుల సంఖ్య తగ్గే అవకాశం ఉంటుంది. సోమవారం స్టడీగా కలెక్షన్స్ రాబట్టగలితే ఆ సినిమాలకు లాంగ్ రన్ ఉంటుంది. ఇప్పుడు 'లెనిన్' ఆ టెస్ట్ ను ఎదుర్కోబోతుంది. ఈ రోజు వసూళ్లలో కూడా కొంత మేర డ్రాప్ కనిపించే ఛాన్స్ ఉంది కానీ ఎంత అనే దానిపై ఈ సినిమా రన్ ఆధారపడి ఉంటుంది. ఈ వర్కింగ్ డేస్ లో కూడా సినిమా గనక స్టెడీగా నిలబడి, డ్రాప్స్ పెద్దగా లేకుండా మేనేజ్ చేయగలిగితే మాత్రం బాక్సాఫీస్ వద్ద సాలిడ్ లాంగ్ రన్ లో భారీ వసూళ్లు రాబట్టే అవకాశం ఉంది.



## 'రణబాలి'పై క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన రష్మిక


టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'రణబాలి' చిత్రంలో హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండగా, రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా రష్మిక మందన్న ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంది. ఒక సీక్వెన్స్‌కు సంబంధించిన విజయ్ దేవరకొండ ఫోటోను షేర్ చేస్తూ, "ఈ ఫోటోను నేను షేర్ చేయవచ్చో లేదో తెలియదు. దీన్ని తీసేయమని చెబుతారేమో కూడా తెలియదు. కానీ విజయ్ దేవరకొండ, దర్శకుడు రాహుల్ సంకృత్యాన్, మొత్తం డైరెక్షన్ టీమ్ ఒక సీన్ కోసం ఎంతో కష్టపడుతున్నారు. ఆ సన్నివేశాన్ని బిగ్ స్క్రీన్‌పై చూడాలని ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. ఈ విషయాన్ని చెప్పకుండా నేను అస్సలు ఉండలేకపోయాను" అని పేర్కొంది. రష్మిక చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో 'రణబాలి' సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెరిగింది.

## ఏకంగా మూడు ఓటీటీ లలో త్రికాల స్ట్రీమింగ్




తెలుగులో ఈ మధ్య కాలంలో వచ్చిన మోస్ట్ డిఫరెంట్ మైథలాజికల్ డార్క్ థ్రిల్లర్ 'త్రికాల'. థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకుని మంచి స్పందన తెచ్చుకున్న ఈ చిత్రం, ఇప్పుడు ఓటీటీలలో సైతం సంచలనం సృష్టిస్తోంది. 'A Script of God' అనే ఆసక్తికరమైన సబ్‌టైటిల్‌తో వచ్చిన ఈ చిత్రం.. ప్రస్తుతం జియో హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్, సన్‌నెక్స్ట్ వంటి ఏకంగా మూడు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో ఏకకాలంలో స్ట్రీమింగ్ అవుతూ దుమ్మురేపుతోంది. అన్ని ప్లాట్‌ఫామ్స్‌లోనూ టాప్ రేటింగ్‌తో ట్రెండ్ అవ్వడమే కాకుండా, ప్రముఖ గ్లోబల్ మూవీ డేటాబేస్ 'ఐఎండీబీ'లో ఏకంగా 9.1 రేటింగ్ అందుకొని టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా నిలిచింది. గ్లామరస్ బ్యూటీ శ్రద్ధా దాస్, మహేంద్రన్, విలక్షణ నటుడు అజయ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాను నూతన దర్శకుడు మణి తెల్లగూటి తెరకెక్కించారు. ఈ సినిమా కేవలం రొటీన్ డైలాగులకే పరిమితం కాకుండా.. హిందూ ధర్మంలోని కర్మ సిద్ధాంతం, గో సంరక్షణ ప్రాముఖ్యత, పునర్జన్మల వైవిధ్యాన్ని విజువల్‌గా ఆవిష్కరించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పౌరాణికతను నేటి ఆధునిక ప్రపంచంతో మేళవిస్తూ.. మైథాలజీ, సైకాలజికల్ హారర్, డార్క్ ఫాంటసీ అంశాలను అద్భుతంగా సమన్వయం చేసి ఈ సినిమాను ఒక విజువల్ వండర్‌గా మలిచారు దర్శకుడు మణి తెల్లగూటి.

## అట్లీ మాస్టర్ ప్లాన్..




బన్నీ ఆసక్తిని చూసి దర్శకుడు అట్లీ ఆయనపై ప్రత్యేకంగా లుక్ టెస్ట్ నిర్వహించారట. ఆ లుక్స్ అన్నీ అద్భుతంగా కుదరడం, పైగా ఒకే సినిమాలో అల్లు అర్జున్ నాలుగు పాత్రల్లో కనిపిస్తే అది మూవీకే అతిపెద్ద ప్లస్ పాయింట్ అవుతుందని భావించి అట్లీ ఇందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రతి పాత్రకు వైవిధ్యమైన బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ ఉండేలా అట్లీ ఎంతో కేర్ తీసుకుంటున్నారట. ప్రస్తుతం దీనికి సంబంధించిన పలు పోస్టులు నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. ఒకవేళ ఇదే నిజమైతే, వెండితెరపై అల్లు అర్జున్ ఫోర్ రోల్స్‌తో సరికొత్త మ్యాజిక్ చేయడం ఖాయమని అభిమానులు పండగ చేసుకుంటున్నారు. మరోవైపు అల్లు అర్జున్ కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ ఛాలెంజింగ్ ప్రాజెక్ట్ అని చెప్పొచ్చు. ఎందుకంటే ఆయన సినీ కెరీర్‌లో ఇంతవరకు ఇలాంటి మల్టిపుల్ రోల్స్ ఉన్న సినిమా చేయలేదు, ఇదే మొదటి ప్రాజెక్ట్ కావడం విశేషం.




Edited, Printed, Published & Owned by **KOMARAJU SRINIVASULU** and Printed at **Ramu Graphics**, Shop No:5,Near Clock Tower Church Compound, Nalgonda District (T.S.), Published From: KOMARAJU SRINIVASULU, Village: Anthaiah Gudem, Post: Duppalapally, Mandal: Thipparthy-508247, Dist. Nalgonda, (T.S) **Editor: KOMARAJU SRINIVASULU. Cell: 7730032999, E-mail: flashindiadaily@gmail.com, www.flashindianews.com, RNI No. APTEL/2010/33229**